జాతీయ దినపత్రిక    Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :166 పేజీలు 8 వెల : 5    మంగళవారం 14 ఏప్రిల్ 2026







## శవరాజకీయాలుల్లో జగన్ దిట్ట

**తండ్రి చనిపోతే సిఎంకోసం పైరవీలు**

**మంత్రి అచ్చన్నాయుడు విమర్శలు**



అమరావతి: శవరాజకీయలు నెరపడంలో జగన్ దిట్ట అని, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సంచలన వ్యాఖ్యలు చేశారు. దివంగత మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి, జగన్ తన తండ్రి శవం పక్కన ఉండగానే ముఖ్యమంత్రి కుర్చీ కోసం సంతకాలు సేకరించిన ఘనుడని సెటైర్లు గుప్పించారు. ఆయన శవ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కార్యాలయంలో అచ్చెన్నాయుడు మీడియాతో మాట్లాడారు. జగన్ రెడ్డి చరిత్ర ఈ రాష్ట్రానికి వెన్నతో పెట్టిన విద్య అని ఎద్దేవా చేశారు. ఆనాడు జగన్‌కు ఉన్న అధికార దాహం చూసే, ప్రజలు గత ఎన్నికల్లో 11 సీట్లు ఇచ్చి వైసీపీ అడ్రస్ గల్లంతు చేశారని అచ్చెన్నాయుడు విమర్శించారు. జనం ఆయనను ఛీత్కరించు కున్నా.. ఇంకా సిగ్గులేకుండా అమరావతిపై అబద్దాలు, మావిగన్ అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తారా..? అని ధ్వజమెత్తారు. అమరావతిని అక్షయపాత్రగా మార్చి తమ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంటే.. జగన్ అండ్ కో అవినీతికి అది కామధేనువులా కనిపించడం మీ దిగజారుడు తనానికి నిదర్శనమని విమర్శించారు. ప్రజలు పెట్టిన వాత ఇంకా పచ్చిగానే ఉందని, అది మర్చిపోయి మాట్లాడితే మళ్లీ అదే గతి పడుతుందని అచ్చెన్నాయుడు హెచ్చరించారు.



# డేటా వినియోగంపై బాబు ప్రత్యేక దృష్టి

**డేటా డ్రివెన్ డిసిషన్ మేకింగ్‌పై ఉన్నతస్థాయి సమీక్ష**

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో రియల్ టైమ్ గవర్నెన్స్ (సమావేశం జరిగింది. వెలగపూడి సచివాలయంలోని ఆర్‌టిజిఎస్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో డేటా డ్రివెన్ డిసిషన్ మేకింగ్‌పై ఉన్నతస్థాయి చర్చ జరిగింది. పాలనలో డేటా వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం, రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరును సమీక్షించారు. ముఖ్య శాఖల కార్యదర్శులతో పాటు ÷నాన్స్, ఎ÷-లానింగ్, వెల్ఫేర్ శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డేటా లేక్ నిర్మాణం, టెక్నాలజీ వినియోగం, డేటా అనలిటిక్స్ ద్వారా నిర్ణయాలు తీసుకునే విధానాలపై చర్చించారు. పాలనలో టెక్నాలజీ వినియోగాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. వివిధ సంస్థల ప్రతినిధులతో పాటు డిజిటల్ కార్పొరేషన్, ట్రికోర్, వాసర్ ల్యాబ్స్ ప్రతినిధులు కూడా సమావేశంలో హాజరయ్యారు. అన్న క్యాంటీన్ ట్రస్ట్, గ్రామ-వార్డు సచివాలయాల అధికారులు కూడా పాల్గొన్నారు. డేటా అనలిటిక్స్ ఆధారంగా నిర్ణయాలు తీసుకునే దిశగా చర్యలు చేపట్టాలని సీఎం అధికారులకు సూచించారు. అలాగే సంబంధిత అన్ని శాఖలు పరస్పరం సమన్వయంతో పని చేయాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు.



## గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలపై దాడులు

**రూ 1.50 కోట్ల విలువైన డొమెస్టిక్ సిలిండర్ల స్వాధీనం.**

**గత నెల రోజుల్లో 2,089 కేసులు నమోదు.**

**పౌరసరఫరాల శాఖ నిరంతర నిఘా**


గత నెల రోజులుగా నిర్వహించిన దాడుల్లో అక్రమంగా తరలిస్తున్న, నిల్వ ఉంచిన 5,079 డొమెస్టిక్ సిలిండర్లు, మరో 70 చిన్న సిలిండర్లను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ 1 కోటి 50 లక్షలు ఉన్నది.

# మత మార్పిడి జరిగితే 5 ఏళ్లు జైలు శిక్ష

**డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు హెచ్చరిక**



భీమవరం:మత మార్పిడి జరిగితే 5 ఏళ్లు జైలు శిక్ష తప్పదని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు హెచ్చరించారు. కొంతమంది మతమార్పిడి విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని రఘురామకృష్ణంరాజు అన్నారు. సోమవారం మత మార్పిళ్లపై రఘురామ మీడియాతో మాట్లాడుతూ.. 'సుప్రీంకోర్టు క్లియర్‌గా చెప్పింది.. ఆర్టికల్ 25 మతం మారే స్వేచ్ఛ ఇచ్చింది. మతతత్వాన్ని మార్చే అధికారం రాజ్యాంగానికి లేదు. దయచేసి హిందూ దళిత సోదరులను మోసం చేయకండి. క్రిస్టియన్‌లకు ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టే హక్కు లేదని అన్నారు. గత నెలలో పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు లోని పెదపేటలో శిథిలావస్థకు చేరిన రామాలయంలో శ్రీరామనవమి పూజలు నిర్వహించేందుకు వెళ్లిన రఘురామకృష్ణరాజుతో పాటు జనసేన నాయకులపైనా కత్తులు, మేకులతో ఆందోళనకారులు దాడి చేశారు. దళితుల ముసుగులో క్రైస్తవులు తమపై దాడికి దిగారని రఘురామ ఆరోపించారు. అన్య మతస్థులు అనుమతిస్తేనే గానీ శ్రీరాముడి దేవాలయానికి వెళ్లి దండ వేయలేని దుస్థితిలో ఉన్నామంటూ ఆవేదన వ్యక్తం చేశారు.




## రాష్ట్రపతితో మంత్రి నారా లోకేశ్ భేటీ




దిల్లీ: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ఏపీ మంత్రి నారా లోకేశ్, కూటమి ఎంపీలు భేటీ అయ్యారు. అమరావతి బిల్లు చట్టరూపం దాల్చడంతో.. లోకేశ్ బృందం రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా అమరావతి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని రాష్ట్రపతికి లోకేశ్ వివరించారు.

# ఆస్తిపన్ను బకాయిలపై 50శాతం వడ్డీ రాయితీ

## నెలఖారు వరకు గడువు పొడిగింపు

అమరావతి: పట్టణ ప్రాంతాల్లో ఆస్తిపన్ను బకాయిలపై ఆస్తిపన్ను బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 31 మార్చి 2026 నాటికి ఉన్న బకాయిలపై వడ్డీలో 50 శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించింది. అయితే ఈ గడువును ఈ నెలాఖరు వరకు పొగిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. ఈ రాయితీని పొందాలంటే బకాయి మొత్తం పూర్తిగా చెల్లించి, మిగిలిన 50 శాతం వడ్డీని ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది. ఇది ఆస్తిపన్ను చెల్లించని వారికి గోల్డెన్ ఛాన్స్ అని చెప్పుకోవాలి. సీడీఎమ్ఏ కమిషనర్ సంపత్ కుమార్ సూచనల మేరకు.. ఈ రాయితీ అమలు ఏప్రిల్ 30 వరకు మాత్రమే అమల్లో ఉండనుంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలపై మాత్రమే 50 శాతం వడ్డీ రాయితీ వర్తిస్తుంది. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని వెంటనే వినియోగించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తిపన్నును ఏప్రిల్ 30, 2026 లోపు ముందస్తుగా మొత్తం చెల్లించేవారికి 5 శాతం అదనపు రాయితీ కూడా లభిస్తుంది. మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలోనూ రాయితీ అమలులో ఉండనుంది. పట్టణాభివృద్ధికి పన్నులు చెల్లించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఆలస్యం చేయకుండా వెంటనే సమీప మున్సిపల్ కార్యాలయం, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఆస్తి పన్ను చెల్లించి ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

# భూ పరిపాలనకు కొత్త దిక్సూచి భూభారతి



హైదరాబాద్,ఏప్రిల్13(ఆర్ఎన్ఎ): ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుప్పకూలిన రెవెన్యూ వ్యవస్థను గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. భూహక్కుల పరిరక్షణ, పారదర్శకత, అవినీతి రహిత సేవలు సామాన్యుడికి సులభంగా అందేలా గత ఏడాది రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టం తెలంగాణ చరిత్రలో కీలక సంస్కరణగా నిలుస్తోందన్నారు. ఈనెల 14వ తేదీతో భూభారతి చట్టం అమలులోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి గారు అధికారులతో భూభారతి చట్టంపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది కేవలం ఒక చట్టానికి ఏడాది పూర్తైన సందర్భం మాత్రమే కాదని, తెలంగాణ రాష్ట్రంలో భూహక్కుల రక్షణకు ప్రారంభమైన కొత్త శకానికి నాందిపలికిన రోజని వ్యాఖ్యానించారు. భూభారతి చట్టానికి ముందు ఆ తర్వాత ఉన్న పరిస్థితులపై అధికారులతో చర్చించారు. ఈ చట్టం తీసుకువచ్చే నాటికి ధరణి పోర్టల్ వల్ల తెలంగాణ ప్రజానీకం ఎదుర్కొన్న పరిస్థితులను ఈ సందర్భంగా మంత్రిగారు గుర్తు చేశారు. 'నాటి పరిస్థితిని పూర్తిగా మార్చాలన్న సంకల్పంతో పారదర్శకత, బాధ్యతాయుత, వేగం అనే మూడు ప్రధాన సూత్రాలతో రెవెన్యూ వ్యవస్థను ప్రజలకు చేరువచేస్తున్నాం. ఈ క్రమంలోనే చారిత్రాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చాం. ఈ చట్టం రాష్ట్రంలోని భూ పరిపాలనను పారదర్శకంగా సులభంగా మార్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సరైన విధివిధానాలు లేకుండా తీసుకొచ్చిన 2020 ఆర్వోఆర్ చట్టం, ధరణి పోర్టల్ వల్ల లక్షలాది మంది ప్రజలు తమ భూముల హక్కుల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. భూమి తమదే అయినప్పటికీ హక్కులను నిరూపించుకునేందుకు అధికారుల, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేది.

ఆనాటి పరిస్థితులను చూసి అధికారంలోకి వచ్చిన వెంటనే ధరణి పోర్టల్‌ను బంగాళాఖాతంలో కలుపుతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకొని గత ఏడాది ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి రోజున గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి చేతుల మీదుగా భూభారతి పోర్టల్‌ను ఆవిష్కరించుకున్నాం.

తెలంగాణ రైతాంగానికి భూ భద్రత కల్పించడంలో భూభారతి ఒక బలమైన ఆయుధంగా మారింది. భూ వివాదాలకు చరమగీతం పాడుతూ, సామాన్యుడికి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగే తిప్పలు తగ్గించడంలో ఈ ఏడాది కాలం ఒక గొప్ప ముందడుగుగా నిలిచింది. ఈ 12 నెలల కాలంలో భూభారతి పోర్టల్ పాత చిక్కుముడులను విప్పడంలో కీలక పాత్ర పోషించింది. ఈ పోర్టల్ ప్రారంభించిన ఏడాదిలోపే 5.20 కోట్లకు పైగా ప్రజలు ఈ పోర్టల్‌ను సందర్శించారు. సుమారు 67 లక్షల మంది పోర్టల్ ద్వారా లాగిన్ అయ్యారు. ప్రజల కోసం రెవెన్యూ శాఖ లో గణనీయమైన మార్పులు తెస్తున్నాం. రైతులకు పారదర్శకంగా సులభతరమైన సేవలు అందించడానికి రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి కేంద్ర ప్రభుత్వం సంస్థ ఎన్.ఐ.సి.తో కలిసి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి ఐదు జిల్లాల్లోని ఐదు మండలాల్లో? ప్రయోగాత్మకంగా ప్రారంభించడం జరిగింది. ఇక్కడ ఎదురయ్యే మంచి చెడులను పరిగణనలోకి తీసుకొని అవసరమైన మార్పులు చేర్పులు చేసి వచ్చే నెలలో జిల్లాకు ఒక మండలంలో ప్రారంభిస్తాం.ఈ ఐదు మండలాల్లో కూడా ప్రతి సర్వే నెంబరుకు భూధార్ నెంబర్‌ను కేటాయిస్తాం. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలన్న సంకల్పంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది. రాష్ట్రంలో నిజాం కాలం నుంచి 378 గ్రామాలను నక్షాలు లేవు. ఇందులో ఐదు గ్రామాలలో రీ సర్వే పూర్తి చేసి భూదార్ నెంబర్ కేటాయించాం.మిగిలిన 373 గ్రామాల్లో రోవర్స్ వంటి ఆధునిక సర్వే సాంకేతికతను ఉపయోగించి రీసర్వే పనులు కొనసాగిస్తున్నాం. ÷ల్లాకు 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి సర్వే చేపట్టబోతున్నాం. సర్వే అనంతరం హద్దులను గుర్తించి భూధార్ నెంబర్ ఇస్తాం. ఈ విధంగా రాష్ట్ర వ్యాప్తంగా దశల వారీగా సర్వే నిర్వహించాలని నిర్ణయించాం.

తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వేనెంబర్లు వినియోగంలో ఉండగా అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ 77 సంవత్సరాలలో 2కోట్ల 29 లక్షలకు చేరాయి. వీటన్నింటికీ భూధార్ నెంబర్ ఇవ్వడానికి ప్రణాళికలు తయారుచేస్తున్నాం. భూ సర్వేకు అవసరమైన సిబ్బందిని సమకూర్చుకోవడం జరిగింది. శిక్షణ ఇచ్చి 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు లైసెన్స్‌లు జారీ చేశాం. భూవిస్తీర్ణాన్ని బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6గురు సర్వేయర్లను నియమించాం. రాష్ట్రంలోని 10,984 రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి జీపీవోలను నియమించడం జరిగింది. గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు స్వస్తి చెప్పి అత్యాధునిక యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం వీలైనంత వరకు వినియోగించుకుంటున్నాం. ఇప్పటికే 411 రోవర్లను కొనుగోలు చేశాం. త్వరలో మరో 400 కొనుగోలు చేయబోతున్నాం. భూ భారతి పోర్టల్ ప్రారంభించిన గత ఏడాది ఏప్రిల్ 14 నుంచి ఇప్పటి వరకు 3.80 లక్షల పాస్ బుక్ లు జారీచేశాం.'అని వివరించారు

# మహిళా రిజర్వేషన్లతో పునర్విభజన లింక్



హైదరాబాద్: మహిళారిజర్వేషన్లు, పునర్విభజనను కలపడంతో రాజకీయ కుట్ర ఉందని సిఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 2026 జనాభా లెక్కల ప్రకారంమహిళారిజర్వేషన్లబిల్లు తీసుకువస్తే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు కట్టుబడి ఉంటామని ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. మహిళాలరాజకీయసాధికారితకు కాంగ్రెస్ మొదటి నుంచి కట్టుబడి ఉంది..నియోజకవర్గాల పునర్వభజనను ప్రధాని మోదీ రాజకీయ పావుగా ప్రమాదకరంగా వాడుకుంటున్నాడని ఆరోపించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ల అంశాలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది రాజకీయ పార్టీలకో, ప్రభుత్వానికో సంబంధించిన అంశం కాదని స్పష్టం చేసిన సీఎం రేవంత్, దీనిని మహిళా రిజర్వేషన్లతో కలిపి చూపించడం సరైంది కాదన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం ఈ రెండు అంశాలను కలిపి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని విమర్శించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ఆయన మత్రులు, ఎంపిలు, ఇతర నాయకులతో కలసి మీడియా సమావేశంలో మాట్లాడారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా దుష్ప్రచారం జరుగుతోందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మహిళలకు ఓటుహక్కు, రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలోనే మహిళలు ముఖ్యమైన పదవులు చేపట్టిన విషయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ రెండూ వేర్వేరు అంశాలని స్పష్టం చేసిన రేవంత్ రెడ్డి, వీటిని కలిపి బీజేపీ రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని విమర్శించారు. ముఖ్యంగా 2011 జనాభా లెక్కల ఆధారంగా ఈ రెండు అంశాలను అనుసంధానించడం వెనుక రాజకీయ కుట్ర, వివక్ష ఉన్నాయని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పూర్తి మద్దతు ఉందని ప్రకటించిన సీఎం రేవంత్, ప్రస్తుతం ఉన్న పార్లమెంట్ సీట్ల ఆధారంగానే ఈ బిల్లును అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలోనే ఈ బిల్లును అమలు చేసి ఉంటే, మరింత మంది మహిళలు పార్లమెంట్‌కు ఎన్నికయ్యేవారని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు.రాజ్యాంగంలోనే పురుషులతో పాటు మహిళలకు ఓటు హక్కు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. అప్పటికిప్రపంచంలోని చాలా దేశాల్లో మహిళలకు ఓటు హక్కు లేదు.. పురుషులతో పాటు మహిళలకు సమాన అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని అన్నారు. దేశ ప్రధానిగా, రాష్ట్రపతిగా, లోక్ సభస్పీకర్ గా, ముఖ్యమంత్రులుగా, గవర్నర్లుగా చాలా రాజ్యాంగబద్ధమైన పదవుల్లో మహిళలకు కాంగ్రెస్ అవకాశం కల్పించిందని గుర్తు చేశారు. మహిళలనాయకత్వంలోపనిచేసిన పార్టీ కాంగ్రెస్.. రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లోమహిళలకురిజర్వేషన్లుతీసుకువచ్చారు.. సోనియా గాంధీ నాయకత్వంలో చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు తీసుకువచ్చారు.. అప్పుడు రాజ్యసభలో ఆమోదించారు..బీజేపీ సహకరించకపోవడం వల్లనే లోక్ సభలోమహిళారిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందలేదన్నారు. ఇంతకాలం ప్రధాని మోదీ ఈ బిల్లును పట్టించుకోలేదు. 2023 లో మహిళారిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతుఇచ్చింది.. 2026 జనాభాలెక్కల తర్వాతగెజిట్ ఆధారంగా మహిళారిజర్వేషన్లు అమలు చేస్తామని చట్టం చేశారు... 2026జనభా లెక్కలు పూర్తి చేసి అమలు చేయకుండా 2011జనాభాలెక్కల ఆధారంగా చట్టం ముందుకు తెస్తున్నారు.. 2026జనాభా లెక్కలప్రకారం నిబంధనను సవరించుకుంటే 2029 లోక్ సభతో పాటు వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళా రిజర్వేషన్లు అమలుచేయొచ్చన్నారు. ఇకపోతే 2011 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్ చేయాలని ఎన్డీయే చూస్తోందన్నారు. కానీ, 2026 జనాభా లెక్కల ప్రకారం డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు అమలు చేయాలన్నది కాంగ్రెస్ డిమాండ్ అని చెప్పారు. ఈ రెండింటినీ కలపడం, పాత జనాభా లెక్కల ప్రకారం వెళ్లడంలో కుట్ర ఉందని ఆక్షేపించారు. 33శాతం మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ సంపూర్ణ మద్దతు ఇస్తుందన్నారు. ఈ రిజర్వేషన్లను ఆర్నెల్లలోనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియ చాలా ప్రమాదకర దిశలో వెళ్తోంది. చిన్న రాష్ట్రాలు, దక్షిణాదికి అన్యాయం జరిగేలా మోదీ కుట్ర చేస్తున్నారు. కుటుంబ నియంత్రణను దక్షిణాది రాష్ట్రాలు సమర్థంగా అమలు చేశాయి. ఉత్తరాదిలో అది సరిగ్గా అమలు కాకపోవడం వల్లే జనాభా విపరీతంగా పెరిగింది. జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపు వద్దని దక్షిణాది రాష్ట్రాలు గట్టిగా చెప్పాయి. దక్షిణాది రాష్ట్రాల వ్యతిరేకత వల్ల మోదీ కొత్త ప్రతిపాదన తీసుకొచ్చారు. ప్రతి రాష్ట్రంలో 50శాతం సీట్లు పెంచుతామని చెబుతున్నారు. ఇలా చేస్తే.. యూపీ, బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో సీట్లు బాగా పెరగనున్నాయి. ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య లోక్‌సభ సీట్లలో అంతరం భారీగా పెరుగుతుందన్నారు. సీట్ల పెంపు తర్వాత దక్షిణాదిలో 195 లోక్‌సభ స్థానాలు అవుతాయి. ఉత్తరాదిలో సీట్లు 620కి పెరుగుతాయి. ఉత్తర, దక్షిణాది మధ్య ప్రస్తుతం ఉన్న 210 సీట్ల అంతరం 412కి పెరుగుతుంది. ఎన్డీయే ప్రభుత్వంలో దక్షిణాది రాష్ట్రాలకు ఏమాత్రం ప్రాధాన్యం దక్కడం లేదు. కేంద్రంలోని కీలక శాఖలు ఏవీ దక్షిణాది రాష్ట్రాలకు ఇవ్వడం లేదు. సీట్లు పెంచాలనుకుంటే అఖిలపక్షాన్ని పిలిచి మాట్లాడాలి. ఏ ప్రాతిపదికన 50 శాతం సీట్లు పెంచుతారు? సీట్లు 50 శాతం పెంచాలని మోదీకి ఏ దేవుడు చెప్పాడు? 50శాతం సీట్లు పెంచితే ఉత్తరాది, దక్షిణాది మధ్య తీవ్ర అంతరం ఏర్పడుతుంది. దక్షిణాదిపై చూపుతున్న వివక్షతో దేశ సమగ్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు

దక్షిణాది రాష్ట్రాల పట్ల వివక్షను మరింత పెంచేలా భాజపా వ్యవహరిస్తోందన్నారు.

దక్షిణాది రాష్ట్రాల పరిస్థితి.. పన్నులు కట్టడం, దిల్లీకి వెళ్లి సలాం కొట్టడం అన్నట్లుగా ఉంది. దీనికి మేం వ్యతిరేకం. దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఫైనాన్షియల్ కేపిటల్స్. ఉత్తరాది రాష్ట్రాలు పొలిటికల్ కేపిటల్స్. పొలిటికల్ కేపిటల్స్ ఎప్పుడూ ఫైనాన్షియల్ కేపిటల్స్‌ని తక్కువగా చూస్తాయి. దక్షిణాది రాష్ట్రాలు ద్వితీయ శ్రేణి పౌరులుగా మిగిలిపోతారని అన్నారు. హైబ్రిడ్ ప్రాతిపదికన సీట్లు పెంచాలనేది మా డిమాండ్. కొత్తగా పెంచే సీట్లలో 50 శాతానికి జీడీపీని ప్రాతిపదికగా తీసుకోవాలి. కొత్తగా పెంచే సీట్లలో 136 సీట్లు జీడీపీ వృద్ధి ఆధారంగా పెంచాలి. మరో 136 సీట్లను జనాభా ప్రాతిపదికగా పెంచాలి. దేశానికి ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలను గౌరవించాలి. చిన్న రాష్ట్రాలకు కూడా న్యాయం జరిగేలా గతంలో సీట్ల కేటాయింపు జరిగిందని రేవంత్‌రెడ్డి అన్నారు. మీడియా సమావేశంల మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి, సీతక్క, పొంగులేటి, ఎంపిలు రఘురామిరెడ్డి, మల్లు రవి, సలహాదారు కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలంటే బిజెపికి చిన్నచూపు

హైదరాబాద్: సీట్ల పునర్విభజనలో పర్సంటేజీలు కాదు నెంబర్ ముఖ్యం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో నెంబర్ ముఖ్యం అంటూ.. వాజపేయి ప్రభుత్వం ఒక్క ఓటుతో పడిపోయిందని గుర్తు చేశారు. నెంబర్ లేకుండా రాజకీయాల్లో ఎవరూ ఎవరితోనూ చర్చలు చేయరని అన్నారు. ఇకపోతే ఇప్పటివరకు15 మంది బీజేపీ అధ్యక్షుల నియామకం జరిగింది.. కాని ఇప్పటివరకు భారతీయజనతా పార్టీ అధ్యక్షురాలి గా ఒక్క మహిళ నియామకంజరగలేదని సిఎం రేవంత్ చురకలంటించారు. బీజేపీకి మహిళ పట్లగౌరవం, చిత్తశుద్ధి ఉందో అర్థమౌతుందన్నారు. ఇందిరాగాంధీ, సోనియా గాంధీ నాయకత్వంలో అతి ఎక్కువ కాలం పనిచేసిన పార్టీ కాంగ్రెస్ మహిళలకు అన్యాయం చేస్తుందా.. అని ప్రశ్నించారు. బీజేపీకి మహిళను అధ్యక్షురాలిగా నియమించుకున్న తర్వాత బండి సంజయ్ మాట్లాడాలన్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలుదక్షణాది రాష్ట్రాల్లోని ఎస్సీ,ఎస్టీ, మహిళలకు వ్యతిరేకం.. అన్నారు. మా ఎంపిలు తెలంగాణను సాధించారు.. ఇప్పుడు పునర్విభజన పైన కూడా పోరాడుతారని సిఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలతో పాటు చిన్న రాష్ట్రాలను కూడా ఐక్యం చేస్తాం అని అన్నారు. పార్లమెంట్ లో బిల్లును ఎలా ఆమోదిస్తారోచూస్తాం.. 60యేళ్లలోమహిళల కోసం కాంగ్రెస్ పార్టీ చాలా చేసింది..46యేళ్లలో ఒక్క మహిళను పార్టీ అధ్యక్షురాలిని బీజేపీచేయలేదు.. జనరల్ సెక్రటరీ ఆర్గనైజేషన్పదవి కూడా ఇవ్వలేదన్నారు. మహిళలను చిన్న చూపు చూడటమే బీజేపీలక్షణం.. ద్వితీయ శ్రేణి పౌరులుగా మహిళలను చూస్తున్నారు..స్వాతంత్యం తెచ్చింది, రాజ్యాంగాన్ని తెచ్చింది, రిజర్వేషన్లుకల్పించింది కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు దేశాన్ని కాపాడుకునే బాధ్యత కూడా కాంగ్రెస్ దే.. అన్నారు. యాభై శాతంతో సీట్ల పునర్విభజన జరిగితే కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు మోదీ ఇంటి ముందు బంట్రోతులుగానిలబడాల్సివస్తుంది.. వాళ్ల అవసరం ఇక ముందు ఉండదన్నారు. అన్ని దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఢిల్లీ, పంజాబ్ లాంటి చిన్న రాష్ట్రాలకు కుదీనిపైన లేఖ రాస్తానని సిఎం రేవంత్ అన్నారు. గతంలోనియోజకవర్గాలపునర్విభజన మూడు సార్లు జరిగింది.. 1967 లో 520సీట్లకు పెంచారు,1976 లో 542సీట్లకుపెంచారు..తర్వాత సిక్కిం నుంచి ఒక సీటు పెరిగి 543 కి పెరిగింది.. 2001 లో వాజ్ పేయి పునర్విభజన పైన చట్టసవరణ చేశారు. దాని వల్ల 2009 లో తెలంగాణకు17 ఎంపీ సీట్లు , ఆంధ్రాకు25 ఎంపీ సీట్లు వచ్చాయి...తెలంగాణ కు 119 అసెంబ్లీ సీట్లు, ఏపీకి175శాసన సభ సీట్లు పెరిగాయి.. స్థూల ఉత్పత్తిలోఅత్యధికంగాభాగస్వామ్యం చేస్తున్న రాష్ట్రాలకు అవకాశం ఇవ్వాలి.. ఈశాన్య రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనాభాప్రాతిపాదికన సీట్లు లేవు.. 100 శాతం జనాభాప్రాతిపదికన సీట్ల పెంపు జరగలేదు.. ప్రాతినిధ్యం కోసమే ఈశాన్య రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎంపీ సీట్లు ఇచ్చారని సిఎం గుర్తు చేశారు. సీట్ల పునర్విజభన పైన అఖిల పక్ష సమావేశంతో పాటు అన్ని సంస్థలతోసంప్రదింపులు చేయాలి.. పార్లమెంటులోపునర్విభజన పైన చర్చించాలి.. నిపుణలతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలి.. అన్ని అసెంబ్లీల్లో చర్చకు పెట్టి పార్లమెంటులో ఆమోదించి నిర్ణయం తీసుకోవాలి.. 2028 మార్చి వరకు ఈ ప్రక్రియను పూర్తి

# భారీ నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్లు

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు మొదలు కావడంతో ముడి చమురు ధరలు భగ్గుమన్నాయి. బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 103 డాలర్లకు చేరుకుంది. హోర్ముజ్‌ను దిగ్బంధిస్తామని ట్రంప్ ప్రకటించడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లు డీలాపడ్డాయి. మరోవైపు డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మరింత పతనమైంది. ఇన్ని వ్యతిరేకతల నేపథ్యంలో సోమవారం సూచీలు నష్టాలతో ప్రారంభమయ్యాయి. నష్టాలతోనే రోజును ముగించాయి. గత సెషన్ ముగింపు



(76,794)తో పోల్చుకుంటే సోమవారం ఉదయం దాదాపు 1600 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా నష్టాల్లోనే కదలాడింది. అయితే ఉదయం భారీ నష్టాలను చవి చూసిన సూచీలు మధ్యాహ్నం తర్వాత కాస్త కోలుకున్నాయి. చివరకు సెన్సెక్స్ 702 పాయింట్ల నష్టంతో 76,847 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 207 పాయింట్ల నష్టంతో 23,842 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్, నిఫ్టీలో జేఎస్‌డబ్ల్యూ ఎనర్జీ, ఎమ్‌సీఎక్స్ ఇండియా, వోల్టాస్, సోలార్ ఇండస్ట్రీస్, అదానీ పవర్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. ఐచర్ మోటార్స్, చోలా ఇన్వెస్ట్‌మెంట్, మారుతీ సుజుకీ, నిప్పాన్, ఏపీఎల్ ఆపోలో మొదలైన షేర్లు నష్టాలు మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ 307 పాయింట్లు నష్టపోయింది. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 330 పాయింట్లు కోల్పోయింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 93.38గా ఉంది.

# గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వలపై దాడులు



హైదరాబాద్: గ్యాస్ సరఫరాలో గృహ వినియోగదారులకి ఎటువంటి ఇబ్బంది రాకుండా రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ నిరంతరం మానిటరింగ్ చేస్తున్నది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గ్యాస్ సిలిండర్ల ను అక్రమ నిల్వ, పక్కదారి పట్టించే వారిపై అధికారులు నిఘా ఉంచి, ఆకస్మిక తనిఖీలు చేస్తున్నారు. డొమెస్టిక్ సిలిండర్ల సరఫరా ప్రక్రియ నిబంధనల ప్రకారం సకాలంలో జరిగేందుకు బుకింగ్స్ / డెలివరీలను కమాండ్ కంట్రోల్ ద్వారా ఆయా ఏజెన్సీ లతో రోజువారీగా చెక్ చేస్తున్నారు. గత నెల రోజులుగా నిర్వహించిన దాడుల్లో అక్రమంగా తరలిస్తున్న, నిల్వ ఉంచిన 5,079 డొమెస్టిక్ సిలిండర్లు, మరో 70 చిన్న సిలిండర్లను విజిలెన్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ 1 కోటి 50 లక్షలు ఉన్నది. ఈ సందర్భంగా 2,089 కేసులు నమోదు చేశారు. వీరిపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టారు. గ్యాస్ సిలిండర్ల అక్రమ నిల్వ, తరలింపు, డెలివరీ లో జాప్యంపై రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్:1967 కు ఫిర్యాదు చేయాలని ప్రభుత్వం సూచించింది.

# అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు



ఖమ్మం: సంక్షేమ పథకాల అమలు, మహిళల ఆర్థిక స్వావలంబన దిశగా ముందడుగు వేసింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొని, అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు, వికలాంగులకు ట్రై సైకిళ్లు, మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్ల పంపిణీ సందర్భంగా మంత్రి తుమ్మల కీలక వ్యాఖ్యలు చేశారు. అంగన్వాడీల సేవలు అమూల్యమని, రాజకీయాలకు అతీతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 'అంగన్వాడీలకు రాజకీయాలతో పనిలేదు. పేద ప్రజలకు, చిన్నారులకు సేవ చేసే గొప్ప భాగ్యం మీకు దక్కింది. యూనియన్ల పేరుతో గొడవలు చేయడం వల్ల జీవితాలు బాగుపడవు, నిబద్ధతతో పనిచేస్తే మీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది' అని మంత్రి చెప్పారు. స్మార్ట్ ఫోన్ల కొనుగోలుపై జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. నేరుగా కంపెనీ నుంచే అతి తక్కువ ధరకే ఫోన్లు కొనుగోలు చేశామని, పారదర్శకత కోసమే ఈ డిజిటల్ విప్లవాన్ని అంగన్వాడీల్లో ప్రవేశపెట్టామని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా అంగన్వాడీలకు కొత్త భవనాల నిర్మాణం చేపడుతున్నామని, గతంలో తానే మంత్రిగా ఉన్నప్పుడు రెండుసార్లు జీతాలు పెంచిన విషయాన్ని ఆయన గుర్తుకు తెచ్చుకున్నారు. మంత్రి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన 'ఇందిరా మహిళా శక్తి సంబరాల'లో భాగంగా 500 మంది మహిళలకు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా సంక్షేమంపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చును మంత్రి వివరించారు. డ్వాక్రా మహిళల కోసం ఈ ఏడాది 23 వేల కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేశామని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ద్వారా ఇప్పటివరకు 10 వేల కోట్ల రూపాయల లబ్ధి చేకూరిందని పేర్కొన్నారు. పేదలందరికీ సన్నబియ్యం అందించడం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం 14 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, గత ప్రభుత్వ హయాంలో జరిగిన రేషన్ బియ్యం అక్రమాలకు అడ్డుకట్ట వేశామని చెప్పారు. ముఖ్యంగా మహిళలు తమ పిల్లల చదువుపై దృష్టి సారించాలని మంత్రి కోరారు. ఖమ్మం జిల్లాలో 3,000 మంది పిల్లలకు గురుకులాల్లో చదువుకునే అవకాశం ఉందని, ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం ఏడాదికి 1.50 లక్షల రూపాయలు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. ఉన్నత విద్య చదివిస్తేనే కుటుంబాలు పేదరికం నుంచి బయటపడతాయని ఆయన వెల్లడించారు.

# మహనీయులు.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్:భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ గారు చేసిన కృషిని ఆయన కొనియాడారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలు, మహిళల సాధికారతకు ఆయన నిరంతరాయంగా కృషి చేశారని గుర్తు చేశారు. దేశ భవిష్యత్తును తనముందుచూపుతో ఊహించి, దార్శనికతతో రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ గారు భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచారని స్మరించారు. అణగారిన వర్గాల ప్రజల హక్కులకు అంబేద్కర్ గారు చేసిన పోరాటం యావత్ ప్రపంచానికి ఆదర్శమని చెప్పారు. ఆ మహనీయుని ఆశయాల సాకారానికి మనమంతా కృషి చేయాలని ముఖ్యమంత్రి గారు పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ ఆలోచనల నుంచి ప్రేరణ పొందిన ప్రజాప్రభుత్వం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు వంటి కీలక నిర్ణయాలు తీసుకుందని గుర్తు చేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ఎ÷-లాన్ అమలు చేయటంతో పాటు రాష్ట్రంలో దళిత, గిరిజన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో గతంలో ఎప్పుడూ లేని విధంగా మెస్ ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు ప్రజాప్రభుత్వంపెంచిందని గుర్తు చేశారు. ÷ూష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతుందని అన్నారు. దీంతో అన్ని వర్గాలు, అన్ని మతాల పిల్లలందరూ ఒకే చోట నాణ్యమైన విద్యాబోధనను అందుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.



ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులతో ఎసిఎల్బి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని. బాధితులకు సత్వరమే న్యాయం చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు.
జిల్లా నలుమూలల నుంచి ప్రజావాణిలో భూ సంబంధిత, హౌసింగ్, ఆసరా పింఛన్ల మరియు ఇతర సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన 235 అర్జీలను ఆయన స్వీకరించారు. అర్జీదారులకు న్యాయం చేసి తిరిగి అర్జీ పెట్టుకోకుండా సకాలంలో సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.
ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ నాగరాజమ్మ, ఏఓ రాజ్ కుమార్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## 12.87లక్షల విలువైన చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**




మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారు మైదుకూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో 20 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.12,87,525 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, పేద మరియు ఆర్థికంగా బలహీన వర్గాలకు వైద్య చికిత్స కోసం ప్రభుత్వం అందిస్తున్న ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉందని తెలిపారు. అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు ఈ ఆర్థిక సహాయం పెద్ద ఊరటగా నిలుస్తోందని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తోందని, అత్యవసర పరిస్థితుల్లో ఎప్పటికప్పుడు అండగా నిలుస్తోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చెక్కులు అందుకున్న లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, ఎమ్మెల్యే గారికి మరియు ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలి జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి ప్రతాపరెడ్డి

**ఉదయం న్యూస్ వనపర్తి**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని ప్రాథమికోన్నత పాఠశాల నాగవరంలో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ నిర్వహించడం జరిగింది. ఇందులో జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి ప్రతాపరెడ్డి పాల్గొని రహదారిపై వెళ్లేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు హెల్మెట్ ధరించడం సీట్ బెల్ట్ ధరించడం చేయాలని,మద్యం తీసుకొని వాహనాలు నడపకూడదని, మైనర్లు వాహనాలు నడపకూడదని తెలిపారు. విద్యార్థులు ఖావీ ప్రదర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రవీందర్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయం ఆవరణంలో చలివేంద్రం ఏర్పాటు




**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

ఆళ్లగడ్డలో వేసవి తాపం నుండి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేశారు.తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో రెవెన్యూ సిబ్బంది ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రాన్ని సోమవారం తహశీల్దార్ జ్యోతి రత్నకుమారి ప్రారంభించారు.
ప్రతి ఏటా ప్రజల సౌకర్యార్థం వేసవిలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు.చలివేంద్రం ఏర్పాటులో కృషి చేసిన రెవెన్యూ సిబ్బందిని తహశీల్దార్ అభినందించారు.వేసవి ఉష్ణతాపం నుండి ప్రజలకు కొంత ఉపశమనం లభిస్తుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నూర్జహాన్, మున్సిపల్ కమిషనర్ కిషోర్ పాల్గొన్నారు.

## విద్యార్థిని పరీక్షలకు అనుమతించని పాలిటెక్నిక్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి:

**- అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర అధ్యక్షులు సగిలి రాజేంద్ర ప్రసాద్.**

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**




ఫీజు కట్టలేదని విద్యార్థిని పరీక్షకు అనుమతించని శ్రీ వడ్డమాని చిదానందం మెమోరియల్ పాలిటెక్నిక్ కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) రాష్ట్ర అధ్యక్షులు సగిలి రాజేంద్ర ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ... కడప జిల్లా బద్వేలు పట్టణంలోని శ్రీ వడ్డమాని చిదానందం మెమోరియల్ పాలిటెక్నిక్ కళాశాల యాజమాన్యం కళాశాల ఫీజు కట్టలేదని కారణంతో 4వ సెమిస్టర్ పరీక్షకు అనుమతించకపోవడం దారుణమని వారు అన్నారు. ఫీజు కట్టలేదనే కారణంతో విద్యార్థి భవిష్యత్ ను అంధకారంలోకి నెట్టేస్తూ పరీక్షకు అనుమతించకుండా క్రూరంగా వ్యవహరిస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థి భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని మానవతా దృక్పథంతో ఆలోచించి పరీక్షకు అనుమతించాల్సిన యాజమాన్యం రాజకీయ అండదండలతో కేవలం కళాశాల ఫీజు కట్టలేదని సెమిస్టర్ పరీక్షకు అనుమతించకపోవడం దారుణమన్నారు. గతంలో ఇంటర్న్ షిప్ కోసం విద్యార్థులను బెంగుళూరు తీసుకెళ్లేందుకు ప్రతి విద్యార్థి నుండి 6వేల రూపాయలు అక్రమంగా వసూలు చేశారని వారు తెలిపారు. అంతే కాకుండా పరీక్ష ఫీజు వంటి అనేక రూపాలలో విద్యార్థుల నుండి ఫీజులు యాజమాన్యం వసూలు చేస్తుందని వారు తెలిపారు. ఫీజు కోసం సెమిస్టర్ పరీక్షకు అనుమతించని కళాశాల గుర్తింపు రద్దు చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

# ఇంటర్లో స్కాలర్స్ జూనియర్ కాలేజ్ ర్యాంకుల పంట.

**ఉదయం ప్రతినిధి వనపర్తి.**




నేడు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన ఐపీఈ 2026 లో ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో గతం మాదిరిగా ఎంపీసీ బైపీసీ గ్రూపులలో స్కాలర్స్ కాలేజ్ విజయధ్వని మారు మ్రో గించింది . విజయం సాధించినస్కాలర్స్ విద్యార్థుల వివరాలు ఇలా ఉన్నాయి .ద్వితీయ సంవత్సరం బైపిసి లో బి మహాలక్ష్మి9 93 మార్కులు .అలీషా సాజి 992 సుస్మిత 991 బాంధవి990 మార్కులు సాధించారు. కే నరేంద్ర 992. కే శిరీష 991 .కే జయలలిత 969 మార్కులు సాధించారు అలాగే సీఈసీ లో టి శ్రావణి 771 మార్కులు సాధించి విజేత గా నిలిచారు.ప్రథమ సంవత్సరం బైపిసి లో డీ పల్లవి 437 . బి అక్షయలక్ష్మి 436. భవ్య శ్రీ 434. కే యామిని 434 .సాత్విక 434 .కే రాజేష్ 434 .432 ఇందు .432 అఖిలాండేశ్వరి .432 గేయ శ్రీ. 432 అఖిల మార్కులు సాధించారు. ఎంపీసీలో ఏ .బన్నీ 463. జి హర్షిత 462. శ్రీ వర్షిని 462 .దివ్యశ్రీ 460 మార్కులు సాధించగా సీఈసీలో ముస్కాన్ 406 మార్కులు సాధించి స్కాలర్స్ జూనియర్ కాలేజీ పేరు దశ దిశల విజయ దుందుబు లు మ్రోగేలా చేసిన విద్యార్థులను మరియు ఈ ర్యాంకులలో విజయం సాధించేందుకు ఎంతో సహకరించిన అధ్యాపక అధ్యాపకేతర బృందాన్ని విద్యార్థుల తల్లిదండ్రులను కళాశాల ప్రిన్సిపల్స్ ఏ. శ్రీధర్, బి .మధుసూదన్ గుప్తా తో పాటు డైరెక్టర్స్ డాక్టర్ పి జగదీశ్వర్. డాక్టర్ వరప్రసాదరావు .డాక్టర్ బి నాగేశ్వరరెడ్డి. డాక్టర్ ఎల్ సత్యనారాయణ రెడ్డిలు వీరిని పుష్పగుచ్చములతో అభినందించి హర్షం వ్యక్తం చేశారు

# ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 42 వినతులు.

**కమిషనర్ ఎన్. మౌర్య.**



నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 42 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 24 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 18 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా ఇందిరా మైదానం వద్ద టెంకాయల వ్యాపారం చేస్తూ వ్యర్థాలు అక్కడే వేయడంతో దుర్వాసన వస్తోందని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, గాజువీధిలోని మా ఇంటి గోడను పగలగొట్టి నిర్మాణాలు చేస్తున్నారు పరిష్కరించాలని, లక్ష్మీపురం వద్ద విద్యుత్ తీగలమీద చెట్టు కొమ్మలు పడి ప్రమాదకరంగా ఉంది పరిస్కరించాలని, అక్కారం పల్లి వద్ద పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని, లక్ష్మీపురం కూడలి అన్నపూర్ణ హోటల్ వద్ద ట్రాఫిక్ ఇబ్బందులు పరిష్కరించాలని, హీరోహోండా షోరూం వద్ద రోడ్డు బాగుచేయాలని, శ్రీదేవి కాంప్లెక్స్ వద్ద చెట్లు ఎక్కువగా ఉండడంతో దోమలు ఎక్కువగా ఉన్నాయి పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## నారాయణ విద్యా సంస్థ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి.

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**




జిల్లా లో ప్రైవేటు ఉపాధ్యాయులను వేధిస్తున్న నారాయణ విద్యా సంస్థల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్ చేసారు.సోమవారం నాడు కడప లో కలెక్టరేట్ కార్యాలయం నందు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిప్యూటీ కలెక్టర్ జ్యోతి కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ నారాయణ విద్యా సంస్థలలో ప్రైవేటు ఉపాధ్యాయులను బానిసలుగా చూస్తున్నారని అన్నారు.మంచి చదువులు చదివి ఉద్యోగ అవకాశాలు రాక ప్రైవేటు ఉపాధ్యాయుల వృత్తిలో చేరితే కార్పొరేట్ విద్యా సంస్థలు ఎక్కువ జీతం ఆశ చూపి తీరా చేరిన తర్వాత వారికి అడ్మిషన్ లు టార్గెట్ విధిస్తూ వేధిస్తున్నారన్నారు.జిల్లా లో 45 డిగ్రీల ఎండలో టీచర్లను ఇంటింటికి ప్రచారాలు నిర్వహిస్తున్నారు.రాను అని అన్నవారికి జీతాలు కట్ చేస్తూ ఇంక్రిమెంట్లు ఉండవని తర్వాత విద్యా సంవత్సరం రావద్దని చెబుతున్నారని అన్నారు.ఉద్యయిగా భద్రత లేక చేసిన అప్పుల కు తప్పని పరిస్థితులలో మనసు చంపుకొని చేస్తున్నారని అన్నారు.ప్రభుత్వం ఒంటిపూట బడులు నిర్వహించాలని చెబుతుంటే కార్పొరేట్ నారాయణ విద్యా సంస్థ విద్యార్థులకు,ఉపాధ్యాయులకు సెలవులు ఇవ్వలేదన్నారు.విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద 12 నెలలకు ఫీజులు కట్టించుకొని 10 నెలలు మాత్రమే జీతాలు ఇస్తున్నారని అన్నారు.ప్రైవేటు ఉపాధ్యాయుల చేత ఓట్లు వేయించుకున్న ప్రజా ప్రతినిధులు వీరి సమస్యను గుర్తించాలని ప్రభుత్వం తో మాట్లాడి వీరి హక్కుల కోసం మాట్లాడాలన్నారు.నిరుద్యోగులు అయిన ప్రైవేటు ఉపాధ్యాయులు ఉద్యోగ భద్రత చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు.విద్యా శాఖ అధికారులు సైతం పట్టించుకోవడం లేదన్నారు.వారిపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన నిర్వహిస్తామని అన్నారు.కార్యక్రమంలో కడప నగర సహాయ కార్యదర్శి వంశీ పాల్గొన్నారు

## ఇంటర్మీడియట్ ఫలితాలలో మొదటి ర్యాంక్ సాధించడం వనపర్తికి గర్వకారణం.

**ఉదయం న్యూస్ వనపర్తి**



మొదటి ర్యాంకర్ హసిత శ్రీకి,తల్లిదండ్రులకు శు భాకాంక్షలు తెలిపిన గౌరవ నిరంజన్ రెడ్డి. పట్టణానికి చెందిన రావుస్ కళాశాల విద్యార్థిని ఎం. హసిత శ్రీ ఇంటర్మీడియట్ ఎం.పి.సి లో 996మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి ర్యాంక్ సాధించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారు వారి స్వగృహంలో హసిత శ్రీ విద్యార్థిని సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా గౌరవ నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ హసిత శ్రీ మొదటి నుండి ప్రతిభ గలదని ఈరోజు రాష్టములోనే 996మార్కులతో మొదటి ర్యాంక్ సాధించడం వనపర్తికి గర్వకారణం అని కొనియాడారు. విద్యార్థి, విద్యార్థినిలు చదువును ఇష్టపడి చదువుకోవాలని అదేవిధంగా చదువుతో పాటు పరిసరాలు,సమాజాన్ని అధ్యయనం చేసుకొని తమను తాము తీర్చిదిద్దుకోవాలని సూచించారు. విద్యార్థిని ప్రోత్సహించిన తల్లిదండ్రులు కుసుమా సాయిలను అధ్యాపక బృందానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఆళ్లగడ్డలో నేడు అంబేద్కర్ జయంతి బహిరంగ ర్యాలీ

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**




ఈనెల 14వ తేదీ మంగళవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా బహిరంగ ర్యాలీ నిర్వహించనున్నట్లు జై భీమ్ మాల సంఘం నాయకులు తెలిపారు.పట్టణ సీఐ యుగంధర్ కు సోమవారం ర్యాలీ నిర్వహణకు అనుమతుల పత్రంఅందజేసి, అధికార అనుమతి కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని ఘనంగా జరుపుకోవాలని, ప్రతి ఒక్కరూ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.మంగళవారం ఉదయం తహసీల్దార్ కార్యాలయం నుంచి నాలుగు రోడ్ల కూడలి అంబేద్కర్ విగ్రహం వరకు బహిరంగ ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ర్యాలీ ఏర్పాట్లలో వివిధ పార్టీ మరియు ప్రజా సంఘాల నాయకులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

## బ్రహ్మంగారిమఠంలో అన్యమత ప్రచారాన్ని అరికట్టాలి

### స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్కు వినతి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



ఈరోజే కడప జిల్లా కలెక్టరేట్లో "స్పందన"కార్యక్రమం ద్వారా బ్రహ్మంగారి మఠం చుట్టుప్రక్కల పరిసరాల్లో జరుగుతున్న అన్యమత సభలపై అధికారికంగా ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ ఫిర్యాదుకు స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రస్తుతం నేను ఈ విషయంపై వివరణ ఇవ్వడానికి డిఎస్పీ (ఖ్యా) గారి ఆఫీసుకి వెళు న్నాను.?అయితే,కలెక్టరేట్లో ఫిర్యాదు ఇచ్చినప్పుడు అక్కడ ఉన్న అధికారులు అడిగిన ప్రశ్నలు ప్రతి హిందువును,ప్రతి బ్రహ్మంగారి భక్తుడిని ఆలోచింపజేసేలా ఉన్నాయి.వారు అడిగిన మాటలు ఏమిటంటే:ఆ మఠంలో ఎవరూ లేరా..? అక్కడివారు ఎందుకు పట్టించుకోవడం లేదు?""అక్కడ ఉన్న పీఠాధిపతి ఏం చేస్తున్నారు? కానీ ఆ పోలీస్ ఆఫీసర్ అంత సాఫ్ట్ గా ఏం చేస్తున్నారు అని అడగలేదు కానీ కాస్త గట్టిగా పచ్చిగానే ఈ మాట ఉపయోగించారు (ఎం పీలిలిలికి ఉన్నారంట )ఆయనకు బాధ్యత లేదా?"?"ఆ గ్రామంలో హిందువులే లేరా? అందరూ ఎందుకు మౌనంగా ఉన్నారు?'అధికారులే అంత ఘాటుగా అడుగుతున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోండి. స్వామివారి పేరు మీద వ్యాపారాలు చేసుకుంటూ,ఆయన పేరు చెప్పుకుని బతుకుతున్న వారికి...ఆ పవిత్ర గడ్డపై పరమత ప్రచారం జరుగుతుంటే కనీసం ప్రశ్నించే ధైర్యం లేదా..?ధర్మాన్ని కాపాడలేని వారికి,ధర్మం గురించి మాట్లాడే అర్హత కానీ,బ్రహ్మంగారి పేరు ఎత్తే అర్హత కానీ ఎక్కడుంది?కేవలం పూజలు,ఉత్సవాలు నిర్వహించి డబ్బులుసంపాదించుకోవడమేనా మీ బాధ్యత..?మఠం పవిత్రత దెబ్బతింటుంటే చూస్తూ ఊరుకోవడం మీ అసమర్థత కాదా..?రాజకీయాలకు, భయాలకు లొంగిపోయి మౌనంగా ఉంటే భవిష్యత్తులో ఈ పుణ్యక్షేత్రం మన చేతుల్లో ఉండదు.గ్రామ ప్రజలారా,భక్తులారా..!అధికారులే మనల్ని ప్రశ్నిస్తున్నారు.మన ధర్మాన్ని మనం కాపాడుకోలేమా అని! ఇప్పటికైనా మేల్కొండి.

## స్వచ్ఛ రథాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మైదుకూరు ఉదయం ప్రతినిధి**



మైదుకూరు మండల పరిధిలో స్వచ్ఛత కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడానికి భాగంగా, మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారు మైదుకూరు ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో స్వచ్ఛ రథాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, "స్వచ్ఛ ఆంధ్ర -- స్వర్ణ ఆంధ్ర" లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రాన్ని శుభ్రంగా, పచ్చగా తీర్చిదిద్దేందుకు గొప్ప ముందడుగు వేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ప్రారంభించిన ఈ స్వచ్ఛ రథాలు గ్రామాల్లో ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించి సరైన విధంగా నిర్వహించేందుకు ఉపయోగపడనున్నాయి.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

## ఎన్టీఆర్ సుజల స్రవంతి మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

**ప్రజల దాహార్తిని తీర్చడమే ప్రభుత్వం లక్ష్యం మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దేశాయ్ మాధవస్వామి**

**నందవరం(ఉదయం న్యూస్)**



కేంద్రంలో నందవరం గ్రామంలో ఎస్సీ కాలనీలో ఎమ్మిగనూరు నియోజవర్గ శాసనసభ్యులు బీ వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు నందవరం ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ సుజల స్రవంతి మినరల్ వాటర్ ట్యాంక్ ఓపెన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవ స్వామి మరియు ఎంపీడీవో పుల్లయ్య ప్రారంభించారు. పత్రిక ముఖంగా మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ఈ మినరల్ వాటర్ ట్యాంక్‌లను ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి ఒక్కరూ ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలి" అని కోరారు ఆరోగ్య పరిరక్షణ కలుషిత నీటి వల్ల వచ్చే వ్యాధుల నుండి ప్రజలను కాపాడడమే ఈ పథకం యొక్క ప్రధాన ఉద్దేశమని దేశాయ్ మాధవస్వామి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు దేవల భీమన్న మరియు నందవరం ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ నాగరాజ్ డీలర్ నరసింహులు మరియు 40 బూత్ ఇంచార్జ్ అజయ్ బతకన్నా టీచర్ నరసన్న బండారి రాజు బండారి తిప్పు రాజు సాతర్ల డిష్ దాసు టిడిపి కార్యకర్తలు మరియు ఎస్సీ కాలనీ పెద్దలు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా చేయడం జరిగింది.

## ఏపీ--ఏఐఎంఎస్ 2.0 యాప్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తున్న వ్యవసాయ అధికారులు

**ఈ యాప్ రైతులకు ఎంతో ప్రయోజకరం.**

**మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కొరకు రూపొందించిన ఏపీ--ఏఐఎంఎస్ 2.0 యాప్ రైతులకు ఎంతో ప్రయోజకరమని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. రైతులను వ్యవసాయ రంగంలో చైతన్యవంతులుగా మార్చడానికి ఈ యాప్ ఎంతో దోహదపడుతుందని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. సోమవారం రోజున మండల పరిధిలోని గల రాతన, జొన్నగిరి,బొందిమడుగుల గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి యాప్ యొక్క పనితీరును మరియు ప్రాముఖ్యతను వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు వివరించారు. ఈ యాప్ ద్వారా వాతావరణ పరిస్థితులు,మార్కెట్ ధరలు,రైతులకు అందించే ప్రభుత్వ పథకాల వివరాలు,పంట తెగుళ్ల నివారణ విషయాల వంటి వాటిని రైతులు సులభంగా తెలుసుకోవచ్చని వారు తెలియజేశారు. ఈ సంవత్సరం ఎల్నినో ప్రభావం వలన వర్షభావ పరిస్థితులు తక్కువగా ఉంటాయని, కాబట్టి రైతులు ఉల్లి పంట సాగును సాధ్యమైనంతవరకు తగ్గించి ఆముదము,కొర్ర,సజ్జ,కందులు వంటి పంటలను సాగు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి లక్ష్మీ నారాయణ,వీఏఏ సూర్య ప్రకాష్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దహుల్తి గ్రామంలో ఈరోజు "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమం

**పత్తికొండ నూర్ :(ఉదయం న్యూస్)**




పెద్దహుల్తి గ్రామంలో ఈరోజు "మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు రాజా ముద్ర గల పట్టాదారు పాస్‌బుక్కులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ, గత ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. రైతుల వ్యక్తిగత ఆస్తిపై, అంటే వారి భూముల పాస్‌బుక్కులపై అప్పటి ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి జగన్ బొమ్మలను ముద్రించడం సరికాదని పేర్కొన్నారు. "రైతు ఆస్తిపై మీ బొమ్మ ఎందుకు? రైతుకు సంబంధించిన హక్కుల పత్రం రాజకీయ ప్రచారానికి వేదిక కావడం తగదు" అని విమర్శించారు. ప్రస్తుతం ప్రభుత్వం రైతుల గౌరవాన్ని కాపాడే విధంగా రాజా ముద్రతో పట్టాదారు పాస్‌బుక్కులను అందజేస్తోందని తెలిపారు.
ఇక రైతుల అభివృద్ధి కోసం సాగునీటి పరంగా కూడా కీలక చర్యలు అవసరమని ఈ సందర్భంగా ప్రస్తావించారు. హంద్రీ-నీవా కాలువ పరిధిలో హోసూరు గ్రామం మరియు బురుజుల గ్రామం ల వద్ద స్లూయిజ్ గేట్లు ఏర్పాటు చేసి, పెద్దహుల్తి మరియు చిన్నహుల్తి గ్రామాలకు వంకల ద్వారా నీటిని విడుదల చేయడం ద్వారా భూగర్భ జలాలను పెంచేలా చర్యలు తీసుకొంటాం ఈ చర్యలు అమలు చేస్తే ప్రాంతంలోని రైతులకు నీటి కొరత సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు.
"మీ భూమి -- మీ హక్కు" కార్యక్రమం రైతులకు న్యాయబద్ధమైన హక్కులు కల్పించడమే కాకుండా, భూవివాదాలను తగ్గించి రైతుల జీవితాల్లో స్థిరత్వాన్ని తీసుకువస్తుందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, రైతులు,అధికారులు, పాల్గొన్నారు.

## సస్యశ్యామలంగా మార్చడమే లక్ష్యమని ...ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

**పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్ )**



పత్తికొండ నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా మార్చడమే లక్ష్యమని ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు అన్నారు. పత్తికొండ చెరువు ను ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్ ఇరిగేషన్ అధికారులతో కలిసి పరిశీలించారు. పత్తికొండ చెరువు లో ఎంత మేర నీటి నిలువ ఉందో పరిశీలించారు. చెరువులో ఉన్న ముళ్ళ చెట్లను క్లియర్ చేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. హంద్రీనీవా నీటితో 68 చెరువులను నింపాలని తన తండ్రి కేఈ క్రిష్ణమూర్తి గత టీడీపీ హయాంలోనే ప్రతిపాదనలు తయారు చేసి నిధులను మంజూరు చేయించారన్నారు. అప్పటికే 60 శాతం పనులన్ను కూడా పూర్తిచేశారన్నారు.
అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం చెరువులకు నీరు నింపే అంశాన్ని పట్టించుకోలేదని ఆరోపించారు. ఎన్నికల సమయంలో హడావుడిగా పనులు పూర్తిచేసి ప్రారంభించినా చెరువులకు చుక్కనీరు చేరలేదన్నారు. తిరిగి అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, నియోజకవర్గంలోని చెరువును నీటితో నింపుతోందన్నారు. 68 చెరువులకు నీరు నింపే ప్రతిపా దనలు ఎనిమిదేండ్లకు అమలయ్యాయన్నారు వర్షాధారంపై ఆధారపడ్డ పత్తికొండ నియోజకవర్గంలో వ్యవసాయ, తాగునీటి అవసరాల కోసం హంద్రీనీవా నీటిని తరలించుకునేందుకు మరిన్ని ప్రాజెక్టులను తెచ్చేందుకు సిద్ధమవుతున్నామని అన్నారు.

## ప్రజల అర్జీలకు ప్రాధాన్యత --

**సమస్యల తక్షణ పరిష్కారానికి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారి హామీలి**



**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**

మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారు ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఈ రోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన అర్జీల స్వీకరణ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజల నుంచి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక, అభివృద్ధి సంబంధిత పలు సమస్యలను ఎమ్మెల్యే గారికి వినిపించగా, ప్రతి అర్జీని శ్రద్ధగా పరిశీలిస్తూ సంబంధిత అధికారులకు వెంటనే పరిష్కరించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. న్యాయబద్ధమైన సమస్యల విషయంలో అక్కడికక్కడే సంబంధిత శాఖ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, త్వరితగతిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధితో కూడిన సుపరిపాలనను ప్రజలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. బాధితుల సమస్యలను అధికారులు సమర్థంగా పరిష్కరించేలా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అర్జీల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు స్పందించిన తీరు, సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవడం పట్ల ప్రజల్లో సంతృప్తి వ్యక్తమైంది. తమ సమస్యలకు తక్షణ స్పందన లభించడంతో బాధితులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను వినిపించారు. ఈ కార్యక్రమం ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమవుతూ వారి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే గారు చూపుతున్న కట్టుబాటును మరోసారి రుజువు చేసింది.

## శివన్న నగర్ కాలనీలో (5వ వార్డు) మంచినీటి కొరతను తీర్చిన మాజీ ఎంపీ బుట్టా రేణుక



**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**

ఎమ్మిగనూరు పట్టణంలోని శివన్న నగర్ కాలనీ 5వ వార్డు పరిధిలో తీవ్ర మంచినీటి కొరత నెలకొని కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం స్థానిక నాయకుల దృష్టికి వచ్చింది. ఈ సమస్యను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా చేనేత అధ్యక్షులు ఎంకే శివప్రసాద్ , 5వ వార్డు కన్వీనర్ ఉమ గారు పరిశీలించి, వెంటనే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన బుట్టా రేణుక తక్షణమే స్పందించి, తన భర్త, బుట్ట ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ కి పరిస్థితిని వివరించారు. సేవే లక్ష్యంగా ముందుకు సాగే ఆయన వెంటనే స్పందించి, బుట్టా ఫౌండేషన్ తరఫున శివన్న నగర్ కాలనీకి మంచినీటి ట్యాంకర్లను పంపించి కాలనీవాసులకు తక్షణ ఉపశమనం కలిగించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ, "బుట్టా కుటుంబం ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తూ అవసర సమయంలో వెంటనే స్పందిస్తుంది. బుట్టా ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి" అని పేర్కొన్నారు.

## కూల్ డ్రింక్ షాప్ లోకి దూసుకెళ్లిన కారు

**"ఒకరికి గాయాలు, మూడు బైక్ లు ధ్వంసం"**

**పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్)**





కర్ణాటక నుంచి మంత్రాలయం వెళ్తున్న ఓ కారు పత్తికొండ పాల శీతల కేంద్రం వద్ద అదుపుతప్పింది. రోడ్డు పక్కనున్న చిరు వ్యాపారి దుకాణంతో పాటు ఆగి ఉన్న మూడు ద్విచక్ర వాహనాలను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడే నిలబడి ఉన్న పెండ్లి మాన్ తాండాకు చెందిన రేక్య నాయక్ కు తీవ్ర గాయాలు వెంటనే స్పందించిన స్థానికులు క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారుసంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుంటున్న సిఐ జయన్న

## ఏపీ--ఏఐఎంఎస్ యాప్ రైతులకు ఎంతో ప్రయోజకరం...ఏవో రవి

**ఒక్క యాప్ ద్వారా రైతులకు ఎన్నో ప్రయోజనాలు.**

**మద్దికేర:ఉదయం న్యూస్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ--ఏఐఎంఎస్ యాప్ రైతులకు ఎంతో ప్రయోజకరమని మద్దికేర మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు. సరైన సమయంలో సమాచారం అందించి రైతులను చైతన్య పరచడానికే రాష్ట్ర ప్రభుత్వం ఏపీ-- ఏఐఎంఎస్ యాప్ ను అందుబాటులోకి తీసుకొని వచ్చిందని మండల వ్యవసాయ అధికారి రవి తెలియజేశారు. సోమవారం రోజున ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ--ఏఐఎంఎస్ యాప్ ద్వారా రైతులకు పంటల యాజమాన్యం గురించి,తెగుళ్ళ నివారణ గురించి,ప్రభుత్వ పథకాల గురించి,వ్యవసాయ శాఖ అధికారుల సమాచారం గురించి ఈ యాప్ తెలియజేస్తుందని,ఏఐ సలహాలను కూడా తెలియజేస్తుందని ఆయన వివరించారు. వాయిస్ సపోర్టుతో వ్యక్తిగత సలహాలు,ఉబర్ తరహా సర్వీసులైన ట్రాక్టర్,హార్వెస్టర్లు మరియు డ్రోన్లను యాప్ లోని బుక్ చేసుకోవచ్చు ఆయన తెలియజేశారు. అదేవిధంగా ఈ యాప్ ద్వారా వాతావరణ పరిస్థితులను,పంట ధాన్యాల మార్కెట్ స్థితిగతులను,పంటలకు సోగిన తెగులు నివారణ సూచనలను,ప్రభుత్వం అందించే యంత్రాలు వివరాలను ఈ యాప్ ద్వారా సులభంగా రైతులు తెలుసుకోవచ్చని ఆయన తెలియజేశారు.

## జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతున్న నైట్ పెట్రోలింగ్...

**నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పోలీసుల విధులులి**

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



జిల్లా వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేశారు. జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్., గారి ఆదేశాలతో నేరాల నియంత్రణే లక్ష్యంగా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తున్నారు. నేర నియంత్రణతో పాటు అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించడం కోసం ప్రతీ రోజు నైట్ పెట్రోలింగ్ విధులు కొనసాగుతున్నాయి. లాక్డ్ హౌస్ ( తాళాలు వేసిన ఇళ్లు ) వద్ద దొంగతనాలు జరగకుండా ప్రత్యేకంగా నిఘా ఉంచారు. కింది స్థాయి సిబ్బంది నుండీ ఎస్సైలు, సి.ఐ లు, డీఎస్పీల దాకా రాత్రి వేళ మరింత అప్రమత్తత తో గస్తీ విధులు, పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. బీట్ తనిఖీ అధికారులు, సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి రవాణా వివరాలు, కొత్త వ్యక్తుల వివరాలు ఆరా తీసి అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు. బీట్ తనిఖీ అధికారులు తరచూ బీట్ పాయింట్స్ తనిఖీ చేసి, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎటువంటి నేరాలు జరగకుండా పకడ్బందీగా గస్తీ విధులు నిర్వర్తించేలా చేస్తున్నారు. లాడ్జి రూమ్స్ లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. లాడ్జిలో ఉంటున్న వారి అధార్ కార్డు పరిశీలించి వారు వివరాలు సేకరించారు. లాడ్జిలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేసి అనుమానాస్పద/కొత్త వ్యక్తుల యొక్క వివరాలు ఆరా తీశారు. పాత నేరస్తులు, అనుమానితులు, చెడునడత కలిగిన వారి పై నిఘాను పెడుతున్నారు. మొబైల్ చెక్ డివైస్ ద్వారా అనుమానితులను చెక్ చేస్తున్నారు. దొంగతనాలు, చట్టవ్యతిరేక /అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచుతూ కట్టడి చేస్తున్నారు. దేవాలయాలు, ఎటిఎం కేంద్రాలు, ఇతర ముఖ్య వ్యాపార సముదాయాలు వద్ద అప్రమత్తంగా తిరుగుతూ అనుమానాస్పద వ్యక్తులను విచారించి తనిఖీ చేస్తున్నారు. రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు/గొడవలు జరగకుండా, కారణం లేకుండా రాత్రి వేళ తిరిగే ఆకతాయిల పై.... మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.

## ఆళ్లగడ్డలో జె ఆర్ వెల్నెస్ న్యూట్రిషన్ సెంటర్ ప్రారంభం

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**



ఆహారపరమైన అలవాట్లు, శారీరక వ్యాయామం న్యూట్రిషన్ ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు ని జె ఆర్ వెల్నెస్ సెంటర్ నిర్వాహకురాలు పరివిన్ అన్నారు. సోమవారం ఆళ్లగడ్డ పట్టణశీలోని ఎద్దులపాపమ్మ స్కూల్ గ్రౌండ్ సమీపంలో జె ఆర్ వెల్నెస్ న్యూట్రిషన్ సెంటర్‌ను ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "న్యూట్రిషన్ ఆరోగ్యం పదిలం చేస్తుంది. సరైన ఆహారం తీసుకోవడం ప్రతి ఒక్కరి ఆరోగ్యం కాపాడుతుంది" అని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న వెల్నెస్ కోచ్ హిమబిందు మాట్లాడుతూ, ప్రస్తుత జీవనశైలిలో ప్రతి ఒక్కరు ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మాట్లాడుతూ, "శారీరక ఒత్తిడి తగ్గించుకోవడం, సరైన ఆహార అలవాట్లు అలవరచుకోవడం, వ్యాయామానికి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఆరోగ్యం బాగుంటుంది. ప్రతి ఒక్కరు రోజువారీ ఎక్సర్సైజ్ చేయడం అవసరం" అని సూచించారు.

## మా రోడ్డు వేసేందుకు ఇబ్బందులు సోమిరెడ్డిపల్లి లో మహిళల ఆవేదన

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారి మఠం సోమిరెడ్డి పల్లె గ్రామం అభివృద్ధి దిశగా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు సిసి రోడ్లు పనులు చేపట్టారు అయితే దాదాపు అన్ని రోడ్లు పూర్తి కావస్తున్నాయి 50 మీటర్ల రోడ్డు నిర్మాణం చేపడుతుంటే అదే గ్రామానికి చెందిన వ్యక్తి ఈ స్థలం నాది అంటూ పనులకు ఆటంకాలు కలిగిస్తూ స్థానిక నాయకులపై అబాండాలేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేయడం జరిగింది వివాదం పై రెవెన్యూ అధికారులు విచారణ చేయగా గతంలో మట్టి రోడ్డు ఉందని దాదాపు 100% మంది గ్రామస్తులు మహిళలు అందరూ కలిసి అధికారులకు ఇక్కడ మట్టి రోడ్డు ఉందని వారు వివరించారు అయితే ఇప్పుడు గౌరవనీయులైన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ సోమిరెడ్డి పల్లె గ్రామపంచాయతీ మేజర్ గ్రామమైన మా గ్రామం చిన్నపాటి వర్షానికి నీళ్లు నిలబడి మనసు లు వెళ్ళేదానికే చాలా ఇబ్బందిగా ఉంటుందని మేము పలుసార్లు మా స్థానికల నాయకుల ద్వారా ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకపోవటం జరిగింది ఎమ్మెల్యే వెంటనే స్పందించి మా గ్రామానికి సిసి రోడ్లను వేయించడం జరుగుతుందని అయితే ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది పనులకు ఆటకం కలిగిస్తున్నారు ,స్థానిక మండల నాయకుడు సహకార బ్యాంక్ చైర్మన్ యల్లటూరు సాంబశివరెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఆయన మనోభావాలకు భంగం కలిగిస్తూ సోషల్ మీడియాలో విడియాలు పోస్ట్ చేయడం జరిగిందని ఇవన్నీ కూడా ఆయనపై బురద చల్లే ప్రయత్నం అని తన స్వయంకృషితో కష్టపడి రాజకీయంగా పైకి ఎదిగిన మనిషి సాంబశివారెడ్డి అని గ్రామస్తులు మీడియా ముందు వివరించారు, అదేవిధంగా స్థానిక పంచాయతీలోనూ మండలంలోనూ మంచి పట్టున్న నాయకుడు చిన్న మచ్చలేని మనిషి సాంబశివారెడ్డి అని వారు పేర్కొన్నారు ,

# పలు అభివృద్ధి పనుల ను ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్



**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**

ఖాజీపేట మండలం కొత్తపేట గ్రామంలో గ్రామీణాభివృద్ధికి ఊపిరి పోస్తూ మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారు పలు అభివృద్ధి కార్యక్రమాలను ఘనంగా ప్రారంభించారు. గ్రామ మౌలిక వసతుల అభివృద్ధికి దోహదపడే ఈ పనులు ప్రజల్లో కొత్త ఆశలను నింపాయి. ఈ సందర్భంగా ఉపాధిహామి నిధులతో సుమారు రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన శ్మశానవాటికను ఎమ్మెల్యే గారు ప్రారంభించారు. గ్రామ ప్రజలకు అవసరమైన ముఖ్య సదుపాయాలలో శ్మశానవాటిక ఒకటని, ఇది అందుబాటులోకి రావడం ద్వారా ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా సుమారు రూ.35 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లను కూడా ప్రారంభించారు. ఈ రోడ్ల నిర్మాణంతో గ్రామంలో రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గనున్నాయని పేర్కొన్నారు. అలాగే ఉపాధిహామి నిధుల కింద మంజూరైన రూ.42 లక్షల విలువైన మెటల్ రోడ్డును కూడా ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ రహదారి ద్వారా గ్రామానికి చేరుకోవడం మరింత సులభతరం అవుతుందని తెలిపారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల సందర్భంగా గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు. జయజయధ్వానాలతో, హర్షధ్వానాలతో గ్రామం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో మార్మోగింది. ప్రజల ప్రేమాభిమానాలు ఎమ్మెల్యే గారి పట్ల ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే గారు గ్రామ నాయకుల కృషిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ నిధులను సమర్థవంతంగా వినియోగించి అభివృద్ధి పనులను సమయానికి పూర్తి చేయడం అభినందనీయమని కొనియాడారు. గ్రామ స్థాయిలో నాయకత్వం బలంగా ఉంటేనే అభివృద్ధి వేగంగా జరుగుతుందని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన ఎమ్మెల్యే గారు, ప్రతి గ్రామంలో రోడ్లు, శ్మశానవాటికలు వంటి మౌలిక వసతులను అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను పెంచడమే తన ధ్యేయమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం సందర్భంగా గ్రామ టీడీపీ నాయకులు ఎమ్మెల్యే గారిని శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కీర్తన కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ, మాజీ ఎమ్మెల్యే...



**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**

కాజీపేట అగ్రహారం విద్యార్థి కీర్తన కుటుంబాన్ని కడప ఎంపీ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘురాంరెడ్డిలు పరామర్శించారు. అనంతరం..బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి ఆర్థిక సహాయం అందజేశారు..కడప ఎంపీ అవినాష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి ఎదుట తమ కుటుంబానికి న్యాయం చేయాలని బాధితులు వేడుకున్నారు..జరిగిన సంఘటనపై కీర్తన తల్లిదండ్రులను కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శెట్టి పల్లె రఘురాంరెడ్డి లు అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి కామెంట్స్..కడప జిల్లా చరిత్రలో ఎప్పుడు ఇటువంటి సంఘటన జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు..చిన్న వయసులో ఇటువంటి గాతకం జరగడం దుర్మార్గం అన్నారు..రెండు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో వందల కేసులు ఇలాంటి వచ్చాయన్నారు. మైలవరంలో ఇటువంటి కేసులో ఆరు నెలల నుండి నిందితున్ని కనుగొనలేకున్నారు వ్యవస్థలు ఏం చేస్తున్నాయన్నారు. నిందితులకు వ్యవస్థల మీద ప్రభుత్వం మీద భయం ఉంటే ఇలా చేయరన్నారు..రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో మూడు నాలుగు బెల్టు షాపులు ఉన్నాయన్నారు..మారకద్రవ్యాలు ప్రతి గ్రామంలో విచ్చలవిడిగా దొరుకుతున్నాయన్నారు..ఈ ప్రభుత్వంలో మహిళలు బయటకు రావాలంటే భయపడుతున్నారన్నారు..ఇంట్లో ఉంటేనే మహిళల గొంతు కోస్తున్నారంటే రక్షణ ఎక్కడుందన్నారు..ఇటువంటి సంఘటనలపై కఠిన చర్యలు తీసుకోకుండా ప్రభుత్వం ఎందుకు అలసత్వం వహిస్తోందన్నారు..ప్రభుత్వం మీద వ్యవస్థల మీద ప్రజల్లో నమ్మకం పోయిందన్నారు..ఆంధ్రప్రదేశ్ బీహార్ ను మించిపోయే రాష్ట్రంగా తయారవుతోందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బి.మఠం మండల విద్యార్థినీ విద్యార్థులకు ఎస్ఐ శివప్రసాద్ ఒక సూచన

**ఉదయం ప్రతినిధి బ్రహ్మంగారిమఠం**




బ్రహ్మంగారిమఠం మండలంలోని విద్యార్థిని,విద్యార్థులకు బి.మఠం ఎస్ఐ శివప్రసాద్ ఒక సూచన చేశారు. ముఖ్యంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు పరీక్షల్లో పాస్ అవుతామా లేదా ఒకవేళ పాస్ కాకపోవడం వల్ల ఆత్మహత్యలు చేసుకోవడం అనేది చాలా పిరికితనం అని ఆయన విద్యార్థులకు సూచించారు. నేటి బాలలే రేపటి పౌరులని,నేటి సమాజానికి మీరే దిక్సూచి అని అలాంటి భవిష్యత్తును ఆలోచించకుండా పరీక్షల్లో పాస్ కాలేదన్న కారణంతో ఆత్మహత్యలు చేసుకోవడం పిరికితనంగా భావించాలన్నారు. సమాజంలో గెలుపు ఓటములు సహజమేనని,కానీ ఓడినంత మాత్రాన కృంగి పోవాల్సిన అవసరం లేదని ఆయన ఉద్ఘాటించారు. తిరిగి విజయానికి చేరువ కావడానికి పట్టుదలతో కృషి చేయాలని ఆయన తెలిపారు. మీ తల్లిదండ్రులు మీపై ఎంతో ఆశలు పెట్టుకొని,కూలీ నాలికిపోయి, కాయ కష్టం చేసి,తిని తినక మిమ్ములను చదివిస్తూ ఉంటారని ఆయన అన్నారు. క్షనికావేశంలో తీసుకున్న నిర్ణయాలు అవి జీవితాన్నే నాశనం చేస్తాయని, అలాంటి క్షనికావేశానికి లోను కావద్దని ఆయన కోరారు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని విద్యార్థిని,విద్యార్థులు కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తేవాలని ఆయన సూచించారు.

# ప్రజల మనిషి వైయస్ అవినాష్ రెడ్డి.

-మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామిరెడ్డి.



**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**

వైయస్సార్ కడప జిల్లాలో అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల కోసం పనిచేసే ఏకైక నాయకుడు వైఎస్ అవినాష్ రెడ్డి అని మైదుకూరు మాజీ శాసనసభ్యులు శెట్టిపల్లె రఘురామి రెడ్డి అన్నారు. ఈ రోజు తన స్వగృహంలో వైయస్ అవినాష్ రెడ్డి వ్యక్తిత్వంపై డా.తవ్వా వెంకటయ్య రాసి, వ్యాఖ్యానించి, రూపొందించిన డిజిటల్ డాక్యుమెంటరీని రఘురామి రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘురామి రెడ్డి మాట్లాడుతూ వైయస్ అవినాష్ రెడ్డి అనునిత్యం ప్రజలతో ఉండి, ప్రజల కోసం పనిచేసే ప్రజా నాయకుడని అటువంటి ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిపై కొందరు తమ రాజకీయ స్వార్థం కోసం, తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం, తమ ప్రాబల్యం కోసం వైయస్ అవినాష్ రెడ్డి వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని, అటువంటి వారికి వెంకటయ్య రూపొందించిన డాక్యుమెంటరీ కనువిప్పు కలిగిస్తుందన్నారు.

ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ తన శిష్యుడు డా.తవ్వా వెంకటయ్య వైయస్ కుటుంబం పైన అపారమైన అభిమానం ఉన్నవాడని, గత ఎన్నికల సమయంలో అవినాష్ రెడ్డి పైన పాట రాసి,తినే స్వయంగా గానం చేశాడని,ప్రస్తుతం అవినాష్ రెడ్డి వ్యక్తిత్వంపై కొందరు పనిగట్టుకుని దుష్ప్రచారం చేస్తున్న తరుణంలో వారి నోళ్లు ముగించడానికిఅసలు వైఎస్ అవినాష్ రెడ్డి వ్యక్తిత్వం ఎంత ఉన్నతమైందో కళ్ళకు కట్టినట్టు డాక్యుమెంటరీ రచించి వ్యాఖ్యానించాడన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బ రెడ్డి మాట్లాడుతూ ఎప్పుడూ ఎవరికి కీడు చేయకుండా ప్రజలకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉండి తన అన్న జగన్మోహన్ రెడ్డి అడుగుజాడల్లో నడిచే గొప్ప ప్రజా నాయకుడు అవినాష్ రెడ్డి అని ఆయన వ్యక్తిత్వాన్ని డాక్యుమెంటరీగా రూపకల్పన చేసిన వెంకటయ్యను అభినందించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ జిల్లా అధ్యక్షులు వల్లంబాయి హృషికేశవరెడ్డి మాట్లాడుతూ భూమికి ఎంత సహనం, ఓర్పు ఉందో అవినాష్ రెడ్డికి అంతటి ఓర్పు, సహనము ఉన్నాయని, అవినాష్ రెడ్డి గురించి కడప జిల్లా ప్రజలలో ప్రతి ఒక్కరికి ఆయన వ్యక్తిత్వం గురించి తెలుసు కానీ ఆయన అక్కలైన సున్నితమ్మకు షర్మిలమ్మకు తెలియకపోవడం శోచనీయం అన్నారు. తవ్వా రూపొందించిన వీడియో ద్వారా అయినా వాళ్లు ఆయన వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవాలని కోరారు.

# పవిత్రమైన పుణ్యక్షేత్రం వీరబ్రహ్మేంద్రస్వామి సజీవ సమాధి కూతవేటు దూరంలో... యేసు స్వస్థత పరుస్తాడంట!

## హైందవ సంఘాల ఆవేదన

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**

కందిమల్లయపల్లె పుణ్యక్షేత్రం సాక్షిగా ధర్మం కనుమరుగవుతుంటే చూస్తూనే ఉంటారాకాలజ్ఞానంతో లోకాన్ని మేల్కొల్పిన శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారు సజీవ సమాధి చెందిన అత్యంత పవిత్రమైన ప్రాంతం కందిమల్లయపల్లె. కానీ, నేడు ఆ పవిత్ర గడ్డపై హిందూ ధర్మం అవమానానికి గురవుతోంది. స్వామి వారి సమాధికి కూతవేటు దూరంలో, పోలీస్ స్టేషన్ ఎదురుగానే భారీ ఎత్తున 'యేసు స్వస్థత సభలు' ఏర్పాటు చేయడం దేనికి సంకేతం? ఇది ముమ్మాటికీ వైఫల్యమే! సామాన్య ప్రజలు ఆ ప్రలోభాలకు లొంగిపోయారో లేక "మనకెందుకులే" అని మౌనంగా ఉన్నారో పక్కన పెడితే, మఠం బాధ్యతలు నిర్వహిస్తున్న వారు ఏం చేస్తున్నారు? మఠం అంటే కేవలం రోజువారీ పూజలు, కార్యక్రమాలు నిర్వహించడం మాత్రమే కాదు. ధర్మానికి ముప్పు వాటిల్లుతున్నప్పుడు, ఇతర మతాల ప్రచారం మన పుణ్యక్షేత్రాల ప్రాంగణాల్లోకి చొచ్చుకొస్తున్నప్పుడు చట్టపరంగా అడ్డుకోవాల్సిన బాధ్యత మీపై లేదా?




నేర్చుకోవాల్సింది చాలా ఉంది..మనం మనల్ని "హిందువులం" అని గర్వంగా చెప్పుకుంటాం, కానీ మన ధర్మాన్ని రక్షించుకోవడంలో మాత్రం వెనుకబడి ఉన్నాం. ఒక్కసారి ఆలోచించండి: మొన్న రాయచోటిలో వీరభద్రస్వామి ఊరేగింపును ఒక మసీదు ముందు నుండి వెళ్లనివ్వకుండా అడ్డుకున్నారు. అది వారి ఐక్యత, వారి మతం పట్ల వారికీ ఉన్న గౌరవం.

?ధైర్యం ఉంటే ఇదే క్రైస్తవ సభలను ఏదైనా మసీదు ప్రాంగణాల్లోనో లేక ముస్లింలు అధికంగా ఉండే ప్రాంతాల్లోనో పెట్టగలరాఅక్కడ లేని ధైర్యం మన పుణ్యక్షేత్రం దగ్గరే ఎందుకు వస్తోంది? ఎందుకంటే మనం ప్రశ్నించం కాబట్టి! మనలో ఐక్యత లేదు కాబట్టిఇవాళ అక్కడ.. రేపు పోలేరమ్మ గుడి దగ్గర! ఇవాళ మఠం దగ్గరకు వచ్చారు, రేపు రేపు మీ వీధిలోకి వస్తారు, ఎల్లుండి మీ ఇంటి దేవత పోలేరమ్మ గుడి దగ్గర కూడా సభలు పెడతారు. అప్పుడు కూడా ఇలాగే మౌనంగా ఉంటారా? తిరుమల కొండపై కేవలం స్వామివారి ప్రచారం మాత్రమే ఎలా జరుగుతుందో, బ్రహ్మంగారి పవిత్ర గడ్డపై కూడా ఆయన సిద్ధాంతాలు, ఆయన ధర్మం మాత్రమే ఉండాలి. ఎడారి మతాల వ్యాప్తికి ఇది వేదిక కాకూడదు. కందిమల్లయపల్లె ప్రజలారా.. మేల్కొనండి! మీరు నిజంగా బ్రహ్మంగారి భక్తులైతే, మీ ధర్మం పట్ల మీకు గౌరవం ఉంటే, ఈ మత మార్పిడి సభలను, ప్రలోభాలను ప్రశ్నించండి. అధికారం ఉందనో, రాజకీయ బలం ఉందనో మౌనంగా ఉంటే భవిష్యత్తులో మన అస్తిత్వమే ప్రశ్నార్థకం అవుతుంది. ప్రశ్నించే తత్వం లేని నాడు, ఐక్యత లేని నాడు మనం హిందువులమని చెప్పుకునే అర్హతను కోల్పోతాం. మన గడ్డపై మన ధర్మాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత!

## చలివేంద్రం ప్రారంభించిన ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

బద్వేలు ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో ఆదివారం రాత్రి వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు ఊరిబిండి మహేష్ రెడ్డి, పరిటాల వెంకట సుబ్బయ్య (ఆర్య వైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్), దేవిరెడ్డి తులసి రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఉపయోగకరమని, ప్రజలకు ఉపశమనం కలిగించే చర్యలను మరింతగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బద్వేలు నియోజకవర్గం నాయకులు డాక్టర్ రాజశేఖర్ రాంబాబు పాలకొలను రాజశేఖర్ రెడ్డి జహంగీర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విటమిన్ బి12 లోపం:

డాక్టర్. వి. శ్రావణ్ కుమార్ మెడికేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ

**కోహెడ ప్రతినిధి, ఉదయం న్యూస్**



డాక్టర్.వి. శ్రావణ్ కుమార్ మెడికేర్ హాస్పిటల్ హుస్నాబాద్ రోడ్ కోహెడ మాట్లాడుతూ విటమిన్ బి12 లోపం యొక్క లక్షణాలు. విటమిన్ బి12 మన శరీరంలోని నాడులు మరియు రక్త కణాల ఆరోగ్యానికి చాలా ముఖ్యం. దీని లోపం ఉన్నప్పుడు ఈ క్రింది లక్షణాలు కనిపిస్తాయి. అధిక అలసట మరియు బలహీనత,శరీరం తగినన్ని ఎర్ర రక్త కణాలను తయారు చేయలేకపోవడం వల్ల ఎప్పుడూ నీరసంగా ఉంటుంది. చేతులు, కాళ్లలో తిమ్మిర్లు,నాడులు దెబ్బతినడం వల్ల చేతులు మరియు కాళ్ళలో సూదులతో గుచ్చినట్లు లేదా తిమ్మిర్లుగా అనిపిస్తుంది. జ్ఞాపకశక్తి తగ్గడంవిషయాలను మర్చిపోవడం, ఏకాగ్రత లేకపోవడం మరియు గందరగోళంగా అనిపించడం. నోటి పూత మరియు నాలుక వాపు,నాలుక ఎర్రగా మారడం లేదా నోటిలో తరచూ పుండ్లు కావడం. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది,కొద్ది దూరం నడిచినా ఆయాసం రావడం లేదా గుండె దడ రావడం, చర్మం పాలిపోవడం,

## ముందస్తు పన్ను చెల్లింపులకు రాయితీలు--

**మైదుకూరు ఉదయం ప్రతినిధి**



మైదుకూరు పురపాలక సంఘం పరిధిలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆస్తి పన్నులను ముందస్తుగా చెల్లించే పౌరులకు ప్రత్యేక రాయితీలు కల్పిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీ వై.రంగస్వామి తెలిపారు. గురువారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన వివరాలు వెల్లడించారు.

ఏప్రిల్ 30, 2026 లోపు అడ్వాన్స్ పన్ను చెల్లించిన వారికి ఐదు శాతం రాయితీ ఇవ్వబడుతుందని తెలిపారు. అలాగే పాత బకాయిలను ఏకమొత్తంగా చెల్లించే వారికి యాభై శాతం వడ్డీ మాఫీ కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పన్నుల వసూళ్లను సులభతరం చేసేందుకు పురపాలక సంఘ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సెలవు రోజుల్లో కూడా ఈ కౌంటర్లు పని చేస్తాయని వెల్లడించారు. అలాగే ఆన్లైన్ ద్వారా అధికారిక ప్రభుత్వ వెబ్‌సైట్ మరియు వాట్సాప్ ఈ గవర్నెన్స్ సేవల ద్వారా కూడా పన్నులు చెల్లించే సౌకర్యం అందుబాటులో ఉందన్నారు.

వాట్సాప్ ఈ గవర్నెన్స్ సేవల కోసం 9552300009 నంబర్ ను వినియోగించుకోవచ్చని తెలిపారు.

## వైయస్సార్ కడప జిల్లాలో...

వెలుగులోకి 15వ శతాబ్దం నాటి సతి వీరగల్లు!

**కడప బ్యూరో ఉదయం ప్రతినిధి**



కడప రాజంపేట సర్కిల్ వైయస్సార్ విగ్రహం నుంచి అర కిలోమీటర్ దూరంలోని బుడ్డాయ్యపల్లె పొలాల్లో 15వ శతాబ్దం నాటి సతి వీరగల్లు వెలుగులోకి వచ్చినట్లు రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ తెలిపారు. సిద్ధవటం ఎల్లారెడ్డి, మిడుతూరు వెన్నపూస ఓబుల్ రెడ్డి అందించిన సమాచారంతో పరిశోధన చేసిన ఆయన, ఈ ప్రాంతం పూర్వం ఒక వ్యూహాత్మక మార్గమని, ఇక్కడ జరిగిన స్థానిక ఘర్షణలో మరణించిన వీరుని స్మృత్యర్థం దీనిని ప్రతిష్టించారని వివరించారు. శిల్పశైలి, వస్త్రధారణలను బట్టి ఇది విజయనగర కాలానికి చెందినదిగా గుర్తించారు. శిల్ప విశేషాలు: మధ్యలో ఉన్న వీరుడు తన రెండు పాదాలను కుడివైపునకు తిప్పి ఏకముఖపాదవిన్యాసంలో ఉన్నాడని తెలిపారు. ఇది ఆయనలోని శౌర్యాన్ని, యుద్ధ యాత్రను సూచిస్తోందన్నారు. వీరుని ముఖం కొంత ఛిద్రమైనా, తలపై కేశబంధం(నడితల పైకి ఎత్తిన వెంట్రుకల ముడి), చెవులకు లోలాకులు, నడుము నుంచి పాదాల వరకు వస్త్రధారణ, ఎడమ చేతిని ఎడమవైపు కిందికి ఉంచినట్లు, కుడి చేతిలో ఒక ఖడ్గం ధరించి కింది వైపుకు పట్టుకున్నట్లు అద్భుతంగా శిల్పీకరించారు సతుల వర్ణన: కుడివైపు సతి: సమపాద స్థానకంలో నిలబడి ఉందని తెలిపారు. తలపై కుంతలం (తల మీద అందంగా పూ మొగ్గ వలె మధ్యకు కానీ, పక్కకు కానీ అమర్చబడిన అలంకారం), పెద్ద లోలాకులు, సన్నని నడుముతో శిల్పి ఆమెను అత్యంత సుందరంగా మలిచారు. ఈమె కుడి చేతిలో కలశం, ఎడమ చేతిలో కమల మొగ్గ ధరించి ఉందని చెప్పారు. ఎడమవైపు సతి: ఈమె అర్థవైతస్థితిక స్థానకంలో (కుడి పాదం కుడి వైపుకు, ఎడమ పాదం నేరుగా) నిలబడి ఉందని తెలిపారు. తన కుడి చేతిని నడుము కింద ఆనించి కటిహస్త ముద్రలో ఉండటం భర్త పట్ల ఆమెకున్న అచంచల నిశ్చయాన్ని చాటుతోందని చెప్పారు. ఈ కటిహస్త శైలి విజయనగర శిల్పకళలో అత్యంత ప్రాచుర్యం పొందినది. చేతులలో కంకణాలు, కేయూరాలున్నాయని వివరించారు. పైభాగంలో వీరుడికి, సతులకు పైన అందమైన తోరణాలు (ప్రభావళి) చెక్కబడి ఉన్నాయని తెలిపారు. ఇవి ఆ వీరుడు వీరమరణం పొంది దైవత్వాన్ని పొందాడని సూచిస్తున్నాయని చెప్పారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం


## లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఉత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన చైర్మన్ చెన్నారెడ్డి

**బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి**



బ్రహ్మంగారిమఠం మండలంలోని జి కొత్తపల్లె గ్రామ సమీపాన వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆంజనేయస్వామి దేవాలయాలలో ఈనెల 22 ,23 తేదీల్లో జరిగే నాలుగో వార్షికోత్సవ ఉత్సవాలకు మైదుకూరు శాసనసభ్యుడు పుట్టా సుధాకర్ యాదవ్ ను ఆలయ కమిటీ చైర్మన్ తిమ్మారెడ్డి చెన్నారెడ్డి ఆదివారం రాత్రి ప్రొద్దుటూరులోని స్వగృహంలో కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా ఉత్సవాల సందర్భంగా జరిగే వృషభరాజ్యములకు మొదటి బహుమతిగా లక్ష రూపాయలు తాను ఇస్తానని ప్రకటించినట్లు చైర్మన్ చెన్నారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కె. రమణారెడ్డి, డొల్లు చెన్నయ్య, దేవినేని రమణారెడ్డి భీమటం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెన్నుపల్లి సుబ్బారెడ్డి ,సొసైటీ బ్యాంక్ చైర్మన్ సాంబశివారెడ్డి ఇతర నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఆవుల మృతి - రైతుకు రూ.1 లక్ష సహాయం

### బాధిత రైతుకు అండగా జిల్లా యంత్రాంగం - కలెక్టర్ చేతుల మీదుగా నష్టపరిహారం

**నంద్యాల, ఏప్రిల్ 13:- ఉదయం న్యూస్ ప్రతినిధి**



రుద్రవరం మండలం భూమనాయుడుపల్లి గ్రామానికి చెందిన రైతు సుధాకర్ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు ఆవులను కోల్పోయినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా, సంబంధిత రైతుకు నష్టపరిహారం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ లోపం కారణంగా సుధాకర్ తన జీవనోపాధికి ఆధారమైన రెండు ఆవులను కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. సాధారణంగా వర్షాలు, వరదలు వంటి ప్రకృతి విపత్తుల సందర్భంలోనే ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం వర్తిస్తుందని, ఈ ఘటనలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం నేరుగా సహాయం అందించే అవకాశం లేదని తెలిపారు. అయితే, రైతు ఎదుర్కొన్న కష్టాన్ని పరిగణనలోకి తీసుకుని, పశుసంవర్ధక శాఖ నివేదిక ఆధారంగా జిల్లా యంత్రాంగం తరఫున రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందజేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సహాయాన్ని సద్వినియోగం చేసుకుని తిరిగి జీవనోపాధిని సాధించుకోవాలని రైతుకు సూచించారు.

## నిబంధనలు పాటించండి సురక్షితంగా ఇంటికి చేరుకోండి

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన 'అరైవ్-అలైవ్' కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లి గ్రామంలో రోడ్డు భద్రతా గ్రామ సభ నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్సై విజయభాస్కర్ మరియు ఎస్సై మల్లేశం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది.

గ్రామ అభివృద్ధిలో భాగంగా, గ్రామ సభ్యులతో కలిసి ప్రత్యేకంగా 'విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేశారు. వాహనదారులు, గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ విధిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, హెల్మెట్ ధరించడం మరియు అతివేగాన్ని నియంత్రించడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని ఎస్సై విజయభాస్కర్ సూచించారు.

గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు మరియు పంచాయతీ సిబ్బందితో కలిసి రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ట్రాఫిక్ పోలీసులు ప్రతిజ్ఞ చేయించారు. గ్రామ ప్రజల విన్నపం మేరకు, రహదారి భద్రతలో భాగంగా గ్రామ సర్పంచ్ సహకారంతో రోడ్డుపై ఉన్న ప్రమాదకరమైన గుంతలను పూడ్చివేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఎన్సాన్ పల్లి గ్రామ సర్పంచ్ నాగుల స్రవంతి ప్రశాంత్, ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ నరసింగరావు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, ట్రాఫిక్ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చెక్కు అందజేత...

**కొలిమిగుండ్ల ఏప్రిల్ 13 (ఉదయం న్యూస్):**

కొలిమిగుండ్ల మండలంలోని పెట్టికోట గ్రామానికి చెందిన షేక్ మహమ్మద్ రఫీ గత మూడు సంవత్సరాల కిందట అకస్మాత్తుగా మృతి చెందాడు. మృతుడు మహమ్మద్ రఫీ తెలుగుదేశం పార్టీలో మెంబర్ గా ఉండడంతో అతనికి పార్టీ అధిష్టానం లక్ష రూపాయలను మంజూరు చేసింది. మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆదేశాల మేరకు కొలిమిగుండ్ల టిడిపి కార్యాలయంలో సోమవారం నాడు మృతుని సోదరుడు మహమ్మద్ హాజీ కి లక్ష రూపాయల చెక్కును టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి అందజేశారు. బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని టిడిపి నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల రామేశ్వర్ రెడ్డి, వి ఆర్ లక్ష్మిరెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షుడు గొంగటి హుసేన్ రెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, రవి ప్రకాశ్ రెడ్డి,ఇంకా తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## నేడు మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

### మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు తిరుపాల్ నాయుడు, వెంకటరాముడు చౌదరి.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



మండల కేంద్రమైన తుగ్గలి నందు స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ శ్యాంబాబు ఆదేశాల మేరకు మంగళవారం రోజున అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తుగ్గలి మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు తిరుపాల్ నాయుడు,వెంకటరాముడు చౌదరి లు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఉదయం 11 గంటలకు ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఈ జయంతి వేడుకలకు మండలంలోని గల కూటమి నాయకులు,రాష్ట్ర నాయకులు,ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు అందరూ హాజరై అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని వారు తెలియజేసారు.

## దుద్దేడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని

### జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 14న ప్రారంభమైన పదవతరగతి పరీక్షలు, ఎస్ఎస్‌సీ--2026 బోర్డు మార్గదర్శకాల మేరకు ఎలాంటి అంతరాయాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో సజావుగా కొనసాగుతున్నాయని తెలిపారు. మిగిలిన పరీక్షలను కూడా ఇదే విధంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఏప్రిల్ 15, 16 తేదీల్లో నిర్వహించనున్న లాంగ్వేజ్-1, లాంగ్వేజ్-2 పరీక్షలతొ పదవతరగతి పరీక్షలు ముగిసిపోనున్నందున, అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

పరీక్షా కేంద్రాలలో కట్టుదిట్టమైన నిబంధనలు అమలు చేయాలని, మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్ వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పూర్తిగా నిషేధించాలని, విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతె కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు. పరీక్షా గదుల్లో ఎలాంటి పుస్తకాలు, చార్ట్‌లు లేకుండా పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని, ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని చీఫ్ సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.

పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తూ, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ ద్వారా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

## సజ్జల రామకృష్ణారెడ్డి గారిని కలిసిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఆర్టిఐ ప్రధాన కార్యదర్శి ఏలిచెర్ల నాగ సుబ్బారెడ్డి

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**



శనివారం వైస్సార్సీపీ సెంట్రల్ కార్యాలయం లో జరిగిన ఆర్ టి ఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో సజ్జల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి గారితో కలిసిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఏలిచెర్ల నాగ సుబ్బారెడ్డి. సజ్జల గారితో బద్వేల్ తాలూకాలో, జిల్లాలో పార్టీ రాజకీయ పరిస్థితుల గురించి చర్చించారు ఇంకా పార్టీకి కార్యకర్తలు చేసే సేవలను వారు పడే ఇబ్బందులను ఇతర పార్టీ నాయకుల నుంచి వచ్చే కేసులు తదితర సమాచారాన్ని చేరవేస్తూ జిల్లాలో పార్టీని ముందుకు తీసిపోయే విధంగా ఉంటానని నా సామర్థ్యాన్ని మించి సేవలు అందిస్తానని ఏ లిచెర్ల నాగ సుబ్బారెడ్డి గారు చెప్పారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్పలత గారు ఇంకా పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వెబ్‌ల్యాండ్ సమస్యలకు చెక్.!



**రాయచోటి, ఏప్రిల్ 13: (ఉదయం ప్రతినిధి)**

ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలకు జిల్లా కలెక్టర్ చెక్ పెట్టారు అపరిశుభ్రంగా ఉన్న భూ సమస్యలు పరిష్కారం కావడంతో రైతులు ఊరట చెందుతున్నారు ఈ భూములకు సంబంధించిన 1బీ పత్రాల పంపిణీ చేశారు.అన్నమయ్య జిల్లాలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ వెబ్‌ల్యాండ్ సమస్యలకు జిల్లా యంత్రాంగం వేగంగా పరిష్కారం చూపుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక చర్యల ఫలితంగా, మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో ఏళ్లుగా పరిష్కారం కాని వెబ్‌ల్యాండ్ సంబంధిత సమస్యలను పరిష్కరించి, సంబంధిత రైతులకు 1బీ (అడంగల్) పత్రాలను మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో, వెబ్‌ల్యాండ్ సమస్యలు పరిష్కరించిన ఇద్దరు రైతులకు జిల్లా కలెక్టర్ స్వయంగా 1బీ పత్రాలను అందజేశారు. గత అనేక సంవత్సరాలుగా సర్వే నంబర్ సవరణలు, కొత్త సర్వే నంబర్ల చేర్పులు, అడంగల్ వివరాల సరిదిద్దడం వంటి సమస్యలతో కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న రైతులకు ఈ చర్యల ద్వారా ఊరట లభించింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.మదనపల్లి సబ్ డివిజన్ పరిధిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత పాత రికార్డులు, దస్త్రాలను సమగ్రంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించామని తెలిపారు. ముఖ్యంగా మూడు నుంచి ఐదు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పరిష్కారం కల్పించేందుకు రెవెన్యూ యంత్రాంగం కృషి చేస్తున్నదని పేర్కొన్నారు.భూమి రికార్డులు సరిగ్గా ఉండటం రైతులకు అత్యంత కీలకమని, పంట రుణాలు, భూమి లావాదేవీలు మరియు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడంలో వెబ్‌ల్యాండ్ రికార్డులు ముఖ్య పాత్ర పోషిస్తాయని కలెక్టర్ వివరించారు. రికార్డుల్లో ఉన్న లోపాలను సరిచేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయడమే జిల్లా పరిపాలన ప్రధాన లక్ష్యమని తెలిపారు.మిగిలిన దరఖాస్తులను కూడా వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని, రెవెన్యూ శాఖ అధికారులు బాధ్యతతో పనిచేసి ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.కురబలకోట మండలం తెట్టు గ్రామానికి చెందిన ఎం. చిన్నప్ప రెడ్డి ఖాతా నెంబర్ 2313 పరిధిలోని 909 సర్వే నంబర్‌లో 0.165 సెంట్ల భూమికి సంబంధించి గత సుమారు ఐదు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న భూమి స్వభావం మెట్టా నుంచి పట్టాగా మార్పు సమస్యను జిల్లా యంత్రాంగం వేగంగా పరిష్కరించిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సమస్యను త్వరితగతిన పరిష్కరించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలోని జిల్లా పాలన యంత్రాంగానికి, అలాగే ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వానికి ఎం. చిన్నప్ప రెడ్డి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు.మదనపల్లి మండలం రెడ్డివారి పల్లెకు చెందిన టి. గంగులప్ప కుటుంబానికి కురబలకోట మండలం దుబ్బిగానిపల్లి పంచాయతీలో వ్యవసాయ భూమి ఉంది. వారికి చెందిన ఖాతా నెంబర్లు 3408, 412, 2776, 2778 పరిధిలోని 1419 సర్వే నంబర్‌లో 2.11 ఎకరాల (రెండు ఎకరాలు 11 సెంట్లు) విస్తీర్ణంలో ఉన్న భూమికి సంబంధించి గత సుమారు మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న భూమి స్వభావం మిట్ట నుంచి పట్టాగా మార్పు సమస్యను జిల్లా యంత్రాంగం త్వరితగతిన పరిష్కరించింది.

ఈ సందర్భంగా సమస్యను పరిష్కరించిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆధ్వర్యంలోని జిల్లా పాలన యంత్రాంగానికి,

## తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో

### జరుగుతున్న సమ్మెకి సంఘీభావం తెలిపిన: మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూరాష్ట్రంలోని వర్గాలకు హామీలు ఇచ్చి రెండున్నర ఏం లో అయినా కూడా హామీలు నెరవేర్చడం లేదు 26 వేల మందికి ఆర్టినెస్ గుర్తించి వేతనాలు పెంచారు కేసీఆర్.

కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఆర్టిసన్స్ ఎంప్లాయిస్ ను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తిస్తామన్నారు

కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చాక చాలామందికి ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారు.

అంగన్వాడికి 18వేలు ఇచ్చి రిటైర్మెంట్ అయితే రెండు లక్షలు ఇస్తామన్నారు అడుగుతే పోలీసులతో దాడి చేస్తున్నారు రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదు.

ఇది ప్రజా పాలన కాదు రాక్షస పాలన రాష్ట్రంలో కొనసాగుతుంది.

బట్టి విక్రమార్క పాదయాత్రలో పెద్ద పెద్ద హామీలు ఇచ్చారు కానీ ఇప్పుడు ఒక్కటే నెరవేర్చడం లేదు,

బట్టి విక్రమార్క ప్రజాభవన్ లోకి వెళ్ళగానే మారిపోయారు

అండర్ గ్రౌండ్ పనులతో కమిషన్లు కొట్టే పనిని ప్రభుత్వం చేస్తుంది

అప్పులు తెచ్చి కమిషన్లు కొట్టడం మీద ఉన్న ప్రేమ ప్రజల మీద లేదు.

కేసీఆర్ ఉన్నప్పుడు బిస్కెట్ల మాదిరిగా ట్రాన్స్ఫర్ ఇచ్చారు.

24 గంటలు కరెంటు చెప్పిన 12 గంటలు కూడా సరిగా కరెంటు రావడం లేదు,

ముఖ్యమంత్రి వెంటనే ఆర్టిజెన్స్ ఎంప్లాయిస్ చర్చకు పిలవాలి.

హైకోర్టులో స్టే వచ్చిన ఆర్టిసన్స్ ఎంప్లాయిస్ కు జీతం పెంచారు కేసీఆర్.

ఇచ్చిన మాట నిలబెట్ట కుంటే ఆర్టిసన్స్ తోపాటు బి ఆర్ ఎస్ పార్టీ ప్రత్యక్ష పోరాటం చేస్తాం.

బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమం మరింత ఉదృతం చేస్తామని డిమాండ్ చేస్తున్న.

## నూతన సుంకలమ్మ ఆలయ నిర్మాణానికి భూమి పూజా...

### -గ్రామస్తుల సహకారంతోనే దేవాలయం నిర్మాణానికి శ్రీకారం

**పతికొండనూర్ : (ఉదయం న్యూస్**



)గ్రామంలో ఎన్నో ఏళ్ల నుండి ఉంటున్న సుంకులమ్మ ఆలయం పూర్తిగా పెక్కిలించడంతో నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు.సోమవారం పతికొండ మండల పరిధిలోని నలకదొడ్డి గ్రామంలో గ్రామస్తులు మరియు గ్రామ పెద్దల సహకారంతో సుంకులమ్మ ఆలయాన్ని నూతనంగా నిర్మించడానికి భూమి పూజ చేశారు.దాదాపుగా 20 నుంచి 30 లక్షల దాకా ఖర్చు అయ్యే విధంగా ఉందని గ్రామ పెద్దలు అంచనా.. గ్రామస్తులు బత్తిన లక్ష్మీనారాయణ టిడిపి తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తిన లోకనాథ్,టిడిపి గ్రామ అధ్యక్షుడు బత్తిన రాజశేఖర్ లు చొరవ తీసుకొని గ్రామంలో పిల్ల తలలకు అమ్మవారి ఆశీస్సులు నిత్యం చల్లగా ఉండాలని పాతపడిన దేవాలయాన్ని నూతనంగా నిర్మించడానికి చొరవ చూపినందుకు,గ్రామస్తులు సంతోషించారు.బత్తిన బ్రదర్స్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు దేవాలయం నిర్మాణం పూర్తి అయ్యేంతవరకు సహకరించాలని సూచించారు.అంతేకాకుండా అమ్మవారి ఆశీస్సులు గ్రామస్తులు దీవెనలు ఉన్నంతవరకు గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి,రఘు శేఖర్,బత్తిన హరి వర్ధన్,మల్లికార్జున, శీను,దశరథ,రామలింగప్ప,రామాంజనేయులు, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## అశ్వారావుపేట అభివృద్ధిపై మంత్రి తుమ్మలతో ఎమ్మెల్యే, మున్సిపల్ ప్రజాప్రతినిధుల భేటీ

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో అశ్వారావుపేట మున్సిపాలిటీ ప్రజాప్రతినిధులు సోమవారం దమ్మపేట మండలం గండుగులపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ బృందంలో మున్సిపల్ వైస్ చైర్మన్, వివిధ వార్డుల కౌన్సిలర్లు మరియు ముఖ్య నాయకులు ఉన్నారు.అశ్వారావుపేట ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో ఉండటంతో మన రాష్ట్రానికి ఇది ముఖద్వారం అని ఏపీ వైపు నుండి వచ్చే వాళ్ళు తెలంగాణలోకి ప్రవేశించగానే అశ్వారావుపేట పట్టణం ఎంతో ఆహ్లాదకరంగా, అందంగా కనిపించేలా సుందరీకరణ పనులు చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచేలా అశ్వారావుపేట ముందు ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. చైర్మన్, వైస్ చైర్మన్ మరియు కౌన్సిలర్లు వార్డుల వారీగా ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ, మున్సిపల్ కమిషనర్లతో సమన్వయం చేసుకుంటూ పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జూపల్లి రమేష్, మున్సిపల్ కౌన్సిలర్లు మరియు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని తమ సమస్యలను మంత్రికి వివరించారు.

## మొబైల్ బుక్ కీపింగ్ ఫేస్ రికగ్నిషన్ రద్దు చేయాలి. సిఐటియు.

**ఉదయం ప్రతినిధి సి . బెలగల్ ఏప్రిల్ 14.**



రాష్ట్ర సిఐటియు కమిటీ సి బెలగల్ మండలం పొదుపు లక్ష్మి మహిళలు మరియు వీఓ ఏ లు సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలోధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సుంకన్న మాట్లాడుతూ ప్రభుత్వం వెలుగు వి ఓ ఏల పై పని భారం గా మారిన మొబైల్ బుక్ కీపింగ్ ఫేస్ రికగ్నేషన్ వెంటనేరద్దు చేయాలని అలాగే వి ఓ ఏ లకు మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతన బకాయిలను చెల్లించాలని హెచ్ఆర్పీ పాలసీ అమలు చేయాలని శ్రీనిధి ఇన్సెంటివ్స్ బకాయిలు చెల్లింపు సెల్ ఫోన్స్ గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని అభయ హస్తం డబ్బులు, స్వావలంబన డబ్బులు అలాగే మహిళా మార్ట్ లో పెట్టిన పెట్టుబడులు పొదుపు మహిళలకు తిరిగి చెల్లించాలని 10 లక్షల వరకు వడ్డీ రాయితీ ఇవ్వాలని ఎన్నికల లో ఇచ్చినవాగ్దానాన్ని నెరవేర్చాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 28 వేల మంది పొదుపు సంఘాల మహిళలకు దీర్ఘకాలంగా సేవలందిస్తున్నారని వీరికి కనీస వేతనం 26 వేల రూపాయలు ప్రభుత్వం చెల్లించాలని ఉద్యోగ భద్రత కోసం మొబైల్స్ సిమ్ కార్డ్స్ గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం తదితర డిమాండ్ల సాధనకై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు

# రూ.5 లక్షలకు రూ.10 లక్షలు.. వడ్డీ, టెన్యూర్




కేంద్ర ప్రభుత్వ మద్దతుతో పోస్టాఫీసు ద్వారా అందిస్తోన్న చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో కిసాన్ వికాస్ పత్ర స్కీమ్ ఒకటి. ఇందులో మీ పెట్టుబడి 10 ఏళ్లలోపే రెండింతలు అవుతుంది. అంటే రూ.5 లక్షలు పెట్టిన వారికి రూ.10 లక్షలు వస్తాయి. వడ్డీ రేటు, టెన్యూర్ వంటి పూర్తి వివరాలు ఇప్పుడే తెలుసుకోండి మరి. సామాన్య ప్రజలు సైతం పొదుపు చేసే విధంగా పోస్టాఫీసు వివిధ రకాల చిన్న మొత్తాల పొదుపు పథకాలను అందిస్తోంది. వీటికి కేంద్ర ప్రభుత్వ మద్దతు ఉండడంతో ఎలాంటి రిస్క్ అనేది ఉండదు. ఇందులో ఇన్వెస్ట్ చేయడం ద్వారా నష్టపోయే అవకాశం ఉండదు. మంచి ఆదరణ పొందుతున్న స్మాల్ సేవింగ్స్ స్కీమ్స్‌లో కిసాన్ వికాస్ పత్ర (కేవీపీ) ఒకటి. ప్రస్తుతం ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసినట్లయితే మీ డబ్బులు 10 ఏళ్లు నిండక ముందే రెండింతలు అయ్యేందుకు అవకాశం ఉంది. మీరు పెట్టిన డబ్బులను రెట్టింపు చేసేందుకు కిసాన్ వికాస్ పత్ర పథకానికి 115 నెలలు లేదా 9 ఏళ్ల సమయం మాత్రమే పడుతుంది. కిసాన్ వికాస్ పత్ర స్కీమ్ 2023.... కేంద్ర ప్రభుత్వం అందించే చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో కిసాన్ వికాస్ పత్ర ఒకటి. ఇది భారతీయ పోస్టాఫీసు అందిస్తున్న రిస్క్ ఫ్రీ పెట్టుబడి మార్గంగా చెప్పవచ్చు. దేశంలోని చాలా మంది ప్రజలు ఇందులో పెట్టుబడి పెడుతున్నారు. దీర్ఘకాలం పాటు పెట్టుబడి పెట్టాలని భావించే వారికి ఇంది మంచి స్కీమ్‌గా చెప్పవచ్చు. ఇందులో ప్రస్తుతం 7.5 శాతం మేర వడ్డీ ఇస్తోంది కేంద్రం. అయితే, మూడు నెలలకు ఒకసారి వడ్డీ రేట్లను సమీక్షిస్తుంది. కిసాన్ వికాస్ పత్ర ఖాతాను ఒక వ్యక్తి లేదా గరిష్ఠంగా ముగ్గురు కలిసి జాయింట్ ఖాతా తీసుకోవచ్చు. మైనర్ల తరపున గార్డియన్ తెరవొచ్చు. ఈ ఖాతాను ముందస్తుగానూ క్లోజ్ చేయొచ్చు. అయితే, కేవీపీకి ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కిందకు వర్తించదు. కిసాన్ వికాస్ పత్రా పెట్టుబడులు ట్యాక్స్ పరిధిలోకి వస్తాయని గుర్తుంచుకోవాలి.

మీ డబ్బులు ఎప్పటికి డబులు అవుతాయి? కిసాన్ వికాస్ పత్ర అనేది ఒకేసారి పెద్ద మొత్తంలో ఇన్వెస్ట్ చేసేందుకు అవకాశం కల్పించే పథకం. ఇందులో ఒకేసారి ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. మీ డబ్బులను రెట్టింపు చేసేందుకు 9 ఏళ్ల 7 నెలల సమయం తీసుకుంటుంది. ఉదాహరణకు మీరు రూ. 50 వేలు ఇన్వెస్ట్ చేస్తే ప్రస్తుతం వస్తున్న వడ్డీ రేటు 7.5 శాతంతో చూసుకుంటే 9 ఏళ్ల 7 నెలలకు రూ.1 లక్ష అవుతాయి. అలాగే రూ. 5 లక్షలు ఇన్వెస్ట్ చేసినట్లయితే రూ.10 లక్షలు చేతికి వస్తాయి. 10 ఏళ్ల మెచ్యూరిటీ తర్వాత తీసుకుంటే మీకు వడ్డీ రూపంలోనే రూ.5.50 వేల వరకు వస్తాయి. అంటే మొత్తంగా రూ.10.50 లక్షలు చేతికి వస్తాయి.

# 77 శాతం ప్రీమియంతో లిస్టింగ్..




డామ్స్ ఇండస్ట్రీస్ ఐపీఓ అదరగొట్టింది. ఏకంగా 77.2 శాతం ప్రీమియంతో స్టాక్ మార్కెట్లలో లిస్టింగ్ కు వచ్చింది. దీంతో షేర్లు దక్కించుకున్న ఇన్వెస్టర్లకు భారీ లాభాలు వచ్చాయి. గ్రే మార్కెట్ ప్రీమియం అంచనా కంటే ఎక్కువ ధరతో లిస్ట్ కావడం గమనార్హం. లిస్టింగ్ తోనే ఒక్కో షేరుకు రూ.610 లాభం ఇచ్చింది. డామ్స్ ఇండస్ట్రీస్ ఐపీఓ బంపర్ రిటర్న్స్ ఇచ్చింది. ఈ రోజు స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ అయిన డామ్స్ ఇండస్ట్రీస్ ఐపీఓ భారీ లాభాలు అందించింది. ఐపీఓ ఇష్యూ ధర రూ. 790 (అప్పర్ లిమిట్) తో పోల్చితే ఏకంగా 77.2 శాతం ప్రీమియంతో లిస్టింగ్ అయింది. ఒక్కో షేరు ధర రూ. 1,400 వద్ద లిస్ట్ అయింది. అంటే ఈ ఐపీఓలో షేర్లు దక్కించుకున్న ఇన్వెస్టర్లు ఒక్క షేరుకు తొలి రోజే రూ. 610 చొప్పున లాభం పొందారు. ఈ ఐపీఓ ద్వారా వచ్చిన ఆదాయాన్ని కొత్త మ్యానుఫ్యాక్చరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు, అలాగే సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ ఉపయోగించనుంది. డామ్స్ ఇండస్ట్రీస్ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ డిసెంబర్ 13 వ తేదీన ప్రారంభమై డిసెంబర్ 15 వ తేదీతో ముగిసింది. ఈ క్రమంలో డామ్స్ ఐపీఓకు ఇన్వెస్టర్ల నుంచి భారీ స్పందన లభించింది. ఏకంగా 93 రెట్లు మేర ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోసం కేటాయించిన భాగం 69 రెట్లు ఎక్కువ సబ్‌స్క్రైబ్ అయింది. ఎన్ఐఐలు 66 రెట్లు, క్యూఐబీ విభాగం 116 రెట్లు అధికంగా సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ స్థిరమైన రెవెన్యూ, లాభాల వృద్ధితో ఆర్థికపరంగా ఆకర్షణీయమైన ట్రాక్ రికార్డును కలిగి ఉంది. ఈ క్రమంలో ఈ ఐపీఓకు మంచి స్పందన లభించింది. షేర్లను దక్కించుకునేందుకు ఇన్వెస్టర్లు బిడ్లు దాఖలు చేశారు. డామ్స్ ఐపీఓ గ్రే మార్కెట్ ప్రీమియం ధర అంచనా ముందు నుంచే ఎక్కువగా ఉన్న సంగతి తెలిసిందే. ఇది భవిష్యత్తు వృద్ధిని అంచనా వేస్తుంది. తక్షణం పొందే లాభాల కంటే భవిష్యత్తులో లాభాలు ఇంకా ఎక్కువగా పొందే అవకాశం ఉంటుందని స్వస్తిక ఇన్వెస్ట్‌మార్ట్ వెల్త్ హెడ్ శివాని న్యాతి తెలిపారు. అందుకే దీర్ఘకాలిక లాభాల కోసం చూసేవారు ఈ షేర్లను హోల్డ్ చేయాలని సూచించారు. అయితే స్వల్పకాలికి లభాలు పొందాలనుకుంటున్నవారు షేర్లను తక్షణమే విక్రయించుకోవచ్చని తెలిపారు. డామ్స్ ఇండస్ట్రీస్ దేశీయ మార్కెట్‌తో పాటు అంతర్జాతీయంగా 40 పైగా దేశాల్లో ఫ్లాగ్‌షిప్ బ్రాండ్ డామ్స్ కింద అనేక రకాల స్టేషనరీ,ఆర్ట్ ఉత్పత్తులను విక్రయిస్తోంది. 2023 ఆర్థిక ఏడాదిలో కంపెనీ కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం ఏడాది ప్రాతిపదికన 41 శాతం తగ్గి రూ. 403 కోట్లకు క్షీణించింది. ఏడాది క్రితం లాభంతో పోలిస్తే రూ. 6 కోట్ల నష్టాన్ని చవిచూసింది. జేఎం ఫైనాన్షియల్, బీఎన్ పీ పరిబాస్, ఐసీఐసీఐ సెక్యూరిటీస్, ఐఐఎఫ్ఎల్ సెక్యూరిటీస్ ఈ ఇష్యూకి బ్యాంకర్లుగా వ్యవహరించాయి. ఇండియా షెల్టర్ ఫైనాన్స్ ఐపీఓ ఇండియా షెల్టర్ ఫైనాన్స్ షేర్లు ఇష్యూ ధర రూ.493 తో పోలిస్తే బీఎస్ఈలో 24.27 శాతం లాభంతో రూ.612.70 వద్ద లిస్టింగ్ అయ్యాయి. ఎన్ఎస్ఈలో 26.77 శాతం ప్రీమియంతో రూ.625 వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. లిస్టింగ్ సమయంలో కంపెనీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 6,236.26 కోట్లుగా నమోదైంది. ఐపీఓలో షేర్లు అలాట్ అయిన ఇన్వెస్టర్లు 30 షేర్లపై కనీసం రూ.14,790 పెట్టుబడిగా పెట్టారు. ఈ లెక్కన వారు లిస్టింగ్ లో ఒక్కో లాట్ పై రూ.3,591 లాభాన్ని పొందారు.

# లాకర్ అగ్రిమెంట్ రెన్యువల్ చేశారా?




బ్యాంకులో లాకర్ తీసుకున్నారా? అయితే మీకో అలర్ట్. లాకర్ అగ్రిమెంట్ రెన్యువల్ చేసేందుకు డిసెంబర్ 31 వరకే అవకాశం ఉంది. గడువు ముగిసేలోపు రెన్యువల్ అగ్రిమెంట్ పై సంతకం చేయాలి. లేదంటే తర్వాత ఇబ్బందులు పడాల్సి వస్తుంది. దేశంలోని దాదాపు అన్ని బ్యాంకులు లాకర్ సర్వీసులను ఆఫర్ చేస్తున్నాయి. కస్టమర్లు తమ విలువైన వస్తువులను ఇందులో దాచుకోవచ్చు. వాటికి బ్యాంకులు భద్రత కల్పించినందుకు ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. ఇందుకోసం కస్టమర్, బ్యాంక్ మధ్య అగ్రిమెంట్ ఉంటుంది. ఇలా బ్యాంకు లాకర్ తీసుకున్న కస్టమర్లు తమ లాకర్ అగ్రిమెంట్ రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం బ్యాంక్ లాకర్ అగ్రిమెంట్లను రెన్యువల్ చేసుకోవడానికి గడువు 2023 డిసెంబర్ 31 తో ముగుస్తుంది. 2022 డిసెంబర్ 31కు ముందు బ్యాంక్ లాకర్ అగ్రిమెంట్ సమర్పించిన అకౌంట్ హోల్డర్స్.. రివైజ్డ్ అగ్రిమెంట్‌పై సంతకం చేసి సంబంధిత బ్యాంక్ బ్రాంచ్‌లో అందజేయాలి. లేదంటే ఇబ్బందులు పడాల్సి వస్తుంది.

డిసెంబర్ 31 గడువు లోపు అగ్రిమెంట్ రెన్యువల్ చేయకపోతే లాకర్‌కు యాక్సెస్ నిరాకరించవచ్చు. అదనపు ఛార్జీలు భరించాల్సి రావచ్చు. కస్టమర్ ఎక్స్‌పీరియన్స్ మెరుగుపరచడానికి, రెన్యువల్ ప్రాసెస్ క్రమబద్ధీకరించడానికి ఆర్‌బీఐ రివైజ్డ్ లాకర్ అగ్రిమెంట్ చేయాలని బ్యాంకులకు సూచించింది. బ్యాంకులు అగ్రిమెంట్ ఎగ్జిక్యూషన్ కోసం స్టాంప్ పేపర్లను సరఫరా చేయవచ్చు లేదా బ్రాంచ్‌ల్లో వాటిని అందుబాటులో ఉంచడానికి విక్రేతలతో ఒప్పందం చేసుకోవచ్చు. దీనివల్ల కస్టమర్లు స్టాంప్ పేపర్ల కోసం వెతకాల్సిన అవసరం ఉండదు. మరో వైపు.. అగ్రిమెంట్స్‌పై సంతకం చేయడానికి బ్యాంకులు ఇ-స్టాంప్ ఫెసిలిటీలు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను ఇంటిగ్రేట్ చేసే అవకాశం ఉంది. కస్టమర్‌లు ఏ ప్రదేశం నుంచి అయినా డిజిటల్‌గా సైన్ చేసి అగ్రిమెంట్ ఎగ్జిక్యూట్ చేయవచ్చు. రెండు పార్టీలు సంతకం చేసిన రెన్యూవ్డ్ అగ్రిమెంట్ నకిలీ కాపీని లాకర్ హోల్డర్‌కు అందజేస్తారు. ఒరిజినల్ బ్యాంక్ వద్ద ఉంటుంది. సేఫ్ డిపాజిట్ వాల్ట్‌ల సేఫ్టీ, సెక్యూరిటీ నిర్ధారించే బాధ్యతను బ్యాంకులపై ఉంచింది ఆర్‌బీఐ. ప్రకృతి వైపరీత్యాలు, ఊహించని సంఘటనల సహా సేఫ్ డిపాజిట్ వాల్ట్ శ్రేయస్సుకు భంగం కలిగించే సంఘటనల ను నిరోధించడానికి బ్యాంకులు తగిన చర్యలు తీసుకోవాలి. లాకర్‌లోని వస్తువుల కు బ్యాంకుల నిర్లక్ష్యం వల్ల నష్టం జరిగిందని తేలితే, కస్టమర్‌కు కచ్చితంగా పరిహారం చెల్లించాలి. లాకర్ల భద్రతను నిర్ధారించడం బ్యాంకుల బాధ్యత. లాకర్ అగ్రిమెంట్‌లో లాకర్ యాక్సెస్, పరిమితుల విధానాలు ఉంటాయి. ఊహించని సంఘట నలు ఎదురైనప్పుడు బ్యాంక్ బాధ్యతను వివరిస్తాయి. లాకర్ నిర్వహణ , ఇష్యూ రిపోర్టింగ్‌కి సంబంధించి కస్టమర్ బాధ్యత లను తెలియజేస్తాయి. అధిక రక్షణను కోరుకునే కస్టమర్‌లు బ్యాంక్ అందించిన బేసిక్ లయబిలిటీ కవరేజీకి మించి సప్లిమెంటరీ ఇన్సూరెన్స్ ఆప్షన్‌లను అన్వేషించవచ్చు.

# రూ.1 లక్ష కోట్ల క్లబ్‌లోకి ఎంట్రీ!

ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ షేర్లు అదరగొడుతున్నాయి. గత ఆరు నెలల్లోనే ఏకంగా 80 శాతం పెరిగాయి. దీంతో ఆ బ్యాంక్ రూ.1 లక్ష కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ సాధించిన మూడో బ్యాంకుకో అవతరించింది. ప్రస్తుతం బ్యాంక్ షేర్లు ఏ విధంగా ఉన్నాయో తెలుసుకుందాం. ఇటీవలి కాలంలో దేశీయ స్టాక్ మార్కెట్లు భారీగా పెరుగుతున్నాయి. సరికొత్త గరిష్ఠాలను తాకుతూ రికార్డులు సృష్టిస్తున్నాయి. అలాగే చాలా కంపెనీల స్టాక్‌లు కొత్త శిఖరాలను నమోదు చేశాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంక్ అయిన పంజాబ్ నేషనల్ బ్యాంక్ షేర్లు సైతం రాణించాయి. భారీగా లాభపడ్డాయి. గత ఆరు నెలల కాలంలో ఈ కంపెనీ షేర్లు ఏకంగా 80 శాతం మేర పెరిగాయి. దీంతో ఈ ప్రభుత్వ బ్యాంక్ కూడా స్టాక్ మార్కెట్ లో తన పేరున రికార్డు నమోదు చేసింది. గత వారాంతం శుక్రవారం డిసెంబర్15 వ తేదీనే 1. 33 శాతం లాభపడి రూ. 1 లక్ష కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ లిస్ట్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ ఘనత సాధించిన మూడో బ్యాంకుగా అవతరించింది పంజాబ్ నేషనల్ బ్యాంక్. రూ. 1 లక్ష కోట్ల మార్కెట్ క్యాప్ మార్క్ దాటిన ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో పీఎన్‌బీ కన్నా ముందు దేశీయ అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడాలు ఉన్నాయి. ఎస్‌బీఐ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 5. 79 లక్షల కోట్లుగా ఉంది. అలాగే బ్యాంక్ ఆఫ్ బరోడా మార్కెట్ విలువ రూ. 1. 16 లక్షల కోట్లుగా ఉంది. గత కొన్ని నెలల్లో పీఎన్‌బీ షేర్లు విపరీతమైన పెరుగుదల కనిపించింది. గత వారం చూసుకుంటే నాలుగున్నర శాతం బలపడింది. అలాగే నెల రోజులుగా చూస్తే 17 శాతం పెరిగింది. అలాగే ఆరు నెలల కాలంలో చూస్తే పీఎన్‌బీ షేర్లు 80 శాతం పెరిగాయి. ఈ క్రమంలో ఆరు నెలల క్రితం రూ. 1 లక్ష పెట్టి షేర్లు కొనుగోలు చేసిన వారికి ఇప్పుడు ఆ విలువ రూ. 1 . 80 లక్షలు అయ్యేది. ఈ ఆర్థిక ఏడాది 2023-24 రెండో త్రైమాసికంలో పీఎన్‌బీ ఆశాజనక ఫలితాలను ప్రకటించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ నికర లాభం ఏడాది ప్రాతిపదికన 327 శాతం పెరిగి రూ. 1, 756 కోట్లకు చేరింది. గతేడాది ఇదే త్రైమాసికంలో పీఎన్బీ నికర లాభం కేవలం రూ. 411. 27 కోట్లుగా ఉంది. బ్యాంకు ఆస్తుల నాణ్యత కూడా మెరుగుపడింది. ఈ త్రైమాసికంలో బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తుల నిష్పత్తి ఏడాది క్రితం 10. 48 శాతంగా ఉండగా.. 6. 96 శాతానికి తగ్గింది.

# మాపియా నుండి ఇసుక ను కాపాడండి.

ఆంధ్రప్రదేశ్,, కడప జిల్లా,, రాజంపేట.




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు.... కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం, హత్యారాల ఢ టంగుటూరు చెయ్యేరు నది, ఇసుక రీచ్ లో అక్రమంగా ఇసుక మాపియా.పట్టించుకోని రెవిన్యూ ఢ మైనింగ్ ఢ ప్రభుత్వ అధికారులు.నెల్లూరు లో వైస్సార్ పార్టీ మరియు జమ్మలమడుగు బీజేపీ పార్టీ మరియు రాజంపేట టీడీపీ పార్టీ ఢ జనసేనా నాయకులు ఆధ్వర్యంలో విచ్చలవిడిగా ఇసుక మాపియా.టంగుటూరు ఢ హత్యారాల ఇసుక రీచ్ ల నుండి ప్రభుత్వ నిబంధనలను ఉల్లంగించి అధిక లోడు లారి టిప్పర్ల తో పక్క జిల్లా మరియు రాష్టాలకు ఎగుమతి చేస్తు లక్షల రూపాయలు దోపిడీ చేస్తున్న కాని, ప్రభుత్వ అధికారులు వాళ్లపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం గా ఉన్నారు.ఏపీ సీఎం గారు... మీరైనా స్పందించి మాపియా నుండి ఇసుక ను కాపడాలని ప్రజలు కోరుతున్నారు.మి....కొర్రపాటి నాగరాజ ఆచార్య,, సీనియర్ జర్నలిస్ట్.

## .రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకి కృతజ్ఞతలు తెలిపిన ఎంపీ నాగరాజు



అమరావతి బిల్లుకు ఆమోదం తెలిపినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ కి ఎంపీ బస్తిపాటి నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు...ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్ లో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో కూటమి ఎంపీలు రాష్ట్రపతి తో భేటీ అయ్యారు... ఈ కార్యక్రమంలో సహచర ఎంపీ లతో కలిసి పాల్గొన్న ఎంపీ నాగరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఏకైక రాజధానిగా అమరావతికి శాశ్వత చట్ట బద్దత కల్పిస్తూ ప్రవేశ పెట్టిన బిల్లుకు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసినందు ఆమెకు ధన్యవాదాలు తెలియజేసారు..ఈ సందర్భంగా అమరావతికి చట్టబద్ధత కల్పించడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిందని రాష్ట్రపతి ముర్ముకి ఎంపీ వివరించారు...

# అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా తీర్పు

అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు భారీ ఎదురు దెబ్బ తగిలింది. ఇప్పటికే ఒకసారి అగ్రరాజ్య అధ్యక్షుడిగా ఉన్న డొనాల్డ్ ట్రంప్.. 2024 ఎన్నికల్లో మరోసారి పోటీ చేయాలని విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే కొలరాడో సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసేందుకు ట్రంప్‌కు అర్హత లేదంటూ కీలక తీర్పును ఇచ్చింది. అయితే ఈ తీర్పును అప్పీల్ చేసుకునేందుకు అవకాశం కూడా కల్పించింది. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా నిషేధం 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేసి మరోసారి వైట్‌హౌస్‌లోకి ప్రవేశించాలని ఉవ్విళ్లూరుతున్న మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు కొలరాడో సుప్రీం కోర్టు గట్టి షాక్ ఇచ్చింది. 2020లో అధ్యక్ష ఎన్నికల తర్వాత అమెరికా పార్లమెంటు భవనం క్యాపిటల్ హిల్‌పై దాడికి సంబంధించిన కేసులో విచారణ జరిపిన కొలరాడో సుప్రీంకోర్టు.. ట్రంప్‌కు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. అయితే ఇప్పటివరకు రిపబ్లికన్ పార్టీ తరఫున అభ్యర్థిత్వం పోటీ పడుతున్న వారిలో డొనాల్డ్ ట్రంప్ ముందు వరుసలో ఉండటంతో అధ్యక్ష బరిలో ఉంటానని ట్రంప్ ధీమాగా ఉన్నారు. తాజా తీర్పుతో ఆ ఆశలకు గండి పడింది. అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకుండా ట్రంప్ అనర్హుడని కొలరాడో కోర్టు తాజాగా తీర్పును వెలువరించింది. 2020 అధ్యక్ష ఎన్నికల అనంతరం క్యాపిటల్ హిల్‌పై జరిగిన దాడి డొనాల్డ్ ట్రంప్ వల్లే జరిగిందని కొలరాడో కోర్టు తెలిపింది. అప్పుడు జరిగిన అధ్యక్ష ఎన్నికల్లో అక్రమాలు చోటు చేసుకున్నాయని.. ట్రంప్ ఓడిపోవడానికి ఎన్నికల కమిషన్ కారణమంటూ 2021 జనవరి 6 వ తేదీన ట్రంప్ మద్దతుదారులు వాషింగ్టన్‌లో భారీ ఎత్తున నిరసన తెలియజేశారు. ఆ ర్యాలీ సందర్భంగా ట్రంప్ మద్దతుదారులు అమెరికా పార్లమెంట్ భవనంపై దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలోనే ట్రంప్ కారణంగానే క్యాపిటల్ హిల్‌పై దాడి జరిగిందని.. అందుకే ట్రంప్ ఎన్నికల్లో పోటీ చేయకూడదని ఏడుగురు సభ్యుల బెంచ్ ప్రకటించింది. అమెరికాలో కొత్తగా ఎన్నికైన జో బైడెన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా హింసను ప్రేరేపించేందుకు ట్రంప్ కుట్ర చేశారని బలమైన సాక్ష్యాలు ఉన్నట్లు తీర్పు సందర్భంగా కోర్టు వెల్లడించింది.

ఇక ఎన్నికల బ్యాలెట్ నుంచి డొనాల్డ్ ట్రంప్ పేరును తొలగించాలని కొలరాడో సుప్రీంకోర్టు తాజాగా ఆదేశాలు కూడా జారీ చేసింది. ఈ క్రమంలోనే ఆయనకు కాస్త ఉపశమనం కలిగించే వార్త చెప్పింది. అయితే ఈ తీర్పు కేవలం కొలరాడో రాష్ట్రం వరకు మాత్రమే పరిమితం అవుతుందని వెల్లడించింది. అంటే కేవలం కొలరాడో రాష్ట్రంలో జరిగే ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ పేరును తొలగించనున్నారు. అయితే మిగిలిన రాష్ట్రాలకు మాత్రం ఈ కోర్టు తీర్పు వర్తించదని స్పష్టం చేసింది. దీంతో 2024 మార్చి 5 వ తేదీన కొలరాడోలో జరిగే రిపబ్లికన్ పార్టీ ప్రైమరీ ఎన్నికల్లో ట్రంప్ పేరు ఉండదు. దీంతో 2024 నవంబరు 5 వ తేదీన జరగనున్న అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ అభ్యర్థిత్వంపై ఇది పెను ప్రభావం చూపించనుంది.

అయితే అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న ఒక అభ్యర్థిపై ఇలా అనర్హత పడటం అమెరికా చరిత్రలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. మరోవైపు.. ఈ తీర్పుపై అమెరికా సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు ట్రంప్‌కు అవకాశం కల్పించింది. ఈ అప్పీల్‌కు వచ్చే ఏడాది జనవరి 4 వ తేదీ వరకు ఈ ఉత్తర్వుల అమలును నిలిపివేస్తున్నట్లు కొలరాడో సుప్రీంకోర్టు వెల్లడించింది. దీంతో కొలరాడో స్టేట్ ఎన్నికల్లో ట్రంప్ పోటీ చేస్తారా లేదా అనే నిర్ణయాన్ని అమెరికా సుప్రీంకోర్టు తేల్చనుంది. ఈ క్రమంలోనే కొలరాడో సుప్రీంకోర్టు తీర్పుపై ట్రంప్ అటార్నీ.. సుప్రీంకోర్టులో సవాల్ చేసేందుకు సిద్ధమైంది.

# చైనాలో భారీ భూకంపం..

భారీ తీవ్రతతో సంభవించిన భూకంపం చైనాను తీవ్రంగా వణికించింది. ఈ ఘటనలో ఇప్పటికే చనిపోయిన వారి సంఖ్య వంద దాటిపోగా.. 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు. వందలాది భవనాలు కుప్పకూలాయి. జనం ప్రాణ భయంతో పరుగులు తీసి బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. ఈ క్రమంలోనే చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తాజా భూకంప ఘటనపై స్పందించారు. ఈ సందర్భంగా ఆలౌట్ ఆపరేషన్‌కు పిలుపునిచ్చారు.

వాయువ్య చైనాలో భూకంపం సృష్టించిన భారీ విధ్వంసంతో ఎటు చూసినా శవాలే కనిపిస్తున్నాయి. భారీ ప్రకంపనల ధాటికి కొన్ని భవనాలు దెబ్బతినగా.. మరికొన్ని భవనాలు కుప్పకూలాయి. ఆ కుప్పకూలిన భవనాల శిథిలాల కింద చాలా మంది చిక్కుకుపోయినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆలౌట్ ఆపరేషన్‌కు పిలుపునిచ్చిన చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్.. ప్రజలను రక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. సోమవారం అర్ధరాత్రి 11.59 గంటలకు వాయవ్య చైనాలోని గన్సు, కింగ్ హై ప్రావిన్స్‌లలో భూకంపం సంభవించింది. ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.2 గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది.

ఈ భారీ భూకంపం ధాటికి చైనాలోని గన్సు, కింగ్ హై ప్రావిన్స్‌లలో ఇప్పటివరకు 111 మంది దుర్మరణం పాలైనట్లు చైనా మీడియా జిన్హువా వెల్లడించింది. మరోవైపు.. దాదాపు 200 మంది గాయపడినట్లు చైనా ప్రభుత్వ మీడియా తెలిపింది. ఈ క్రమంలోనే చైనాలో భూకంప పరిస్థితికి సంబంధించి ఆ దేశ అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ సమీక్ష నిర్వహించారు. ఈ నేపథ్యంలోనే ఆలౌట్ పరిశోధన, రెస్క్యూ ఆపరేషన్లు చేసి ప్రజలను రక్షించాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు తీసుకోవాల్సిన అన్ని సహాయక చర్యలను చేపట్టాలని రెస్క్యూ అధికారులను జిన్‌పింగ్ ఆదేశించారు. కూలిన భవనాల శిథిలాల కింద ఉన్నవారిని రక్షించాలని పేర్కొన్నారు. మరోవైపు.. చైనా భూకంప సహాయ ప్రధాన కార్యాలయం, అత్యవసర నిర్వహణ మంత్రిత్వ శాఖ జాతీయ భూకంప.. ఎమర్జెన్సీ రెస్పాన్స్‌ను గ్రేడ్ 2కు అప్‌డేట్ చేశాయి. భూ అంతర్భాగంలో 35 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉందని చైనా నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. గన్సు ప్రావిన్సులోని


# సీఎంని కలిసిన విజయ్



**టా**లీవుడ్ ప్రేమ జంట విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న పెళ్లిపీటలు ఎక్కబోతున్న సంగతి తెలిసిందే. ఈ నెల 26న రాజస్థాన్ లోని ఉదయ్ పూర్ లో వీరి వివాహం అత్యంత వైభవంగా జరగబోతోంది. ఉదయ్‌పూర్‌లోని ప్యాలస్ లో ఇరువురి కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో వివాహం జరగనుంది. చాలా కాలంగా ప్రేమలో ఉన్న వీరు... చివరకు కుటుంబ పెద్దల అంగీకారంతో పెళ్లపీటలు ఎక్కబోతున్నారు. ఉదయ్‌పూర్ లో వివాహానంతరం ప్రముఖుల కోసం హైదరాబాద్‌లో రిసెప్షన్ ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. పెళ్లికి సమయం దగ్గర పడుతుండటంతో... విజయ్ దేవరకొండ పెళ్లి పనుల్లో బిజీగా ఉన్నాడు. తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని విజయ్ కలిశాడు. హైదరాబాద్ లోని రేవంత్ నివాసానికి వెళ్లి స్వయంగా పెళ్లి పత్రికను అందించాడు. తన పెళ్లికి రావాలని ఆహ్వానించాడు. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండకు ముఖ్యమంత్రి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పోస్ట్ వైరల్





**చి**న్న సినిమాలను సపోర్ట్ చేయడానికి రెబల్ స్టార్ ప్రభాస్ ఎప్పుడూ ముందే ఉంటారు. టీజర్, ట్రైలర్ వంటి ప్రమోషనల్ కంటెంట్ రిలీజ్ చేయడమే కాకుండా, సినిమా గురించి సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ తనవంతు పబ్లిసిటీ చేస్తుంటారు. సినిమా నచ్చితే వెంటనే తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తూ, సినిమాకి మరింత బజ్ తీసుకొస్తుంటారు. ఇప్పుడు లేటెస్టుగా 'కపుల్ ఫ్రెండ్లీ' మూవీకి ప్రభాస్ ప్రశంసలు దక్కాయి. సంతోష్ శోభన్, మానస వారణాసి జంటగా నటించిన తాజా చిత్రం 'కపుల్ ఫ్రెండ్లీ'. వాలెంటైన్స్ డే స్పెషల్ గా ఫిబ్రవరి 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకి వచ్చింది. దీనికి యూత్ ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ లభిస్తోంది. జీవితంలో ఎలాంటి ఆశలు లేని ఓ కుర్రాడి లైఫ్ లోకి ఓ అమ్మాయి రావడం.. ఆ అమ్మాయితో ఒకే ఇంట్లో గడపాల్సి రావడం.. ఆ తర్వాత వాళ్లిద్దరి జీవితాల్లో ఎలాంటి మార్పులొచ్చాయి? వీరి ప్రయాణం చివరకు ఎలా ముగిసింది? అనే కథాంశంతో ఈ చిత్రం తెరకెక్కింది. అయితే తాజాగా ఈ సినిమా చూసిన ప్రభాస్.. ఇన్ స్టాగ్రామ్ వేదికగా ప్రశంసలు కురిపించారు.ప్రభాస్ తనకు 'వర్షం' సినిమాలా, సంతోష్ శోభన్ కు 'కపుల్ ఫ్రెండ్లీ' గుర్తుండిపోయే మూవీ అవుతుందని తన పోస్ట్ లో పేర్కొన్నారు. "ఇదొక లవ్లీ, బ్యూటిఫుల్ ఫిలిం. 'కపుల్ ఫ్రెండ్లీ' సినిమాని నిజంగా చాలా బాగా ఎంజాయ్ చేశాను. సంతోష్ - మానస వారణాసి జోడి వండర్ ఫుల్ గా ఉంది. అశ్విన్ ఎంతో ప్రతిభావంతంగా సినిమాను తెరకెక్కించాడు. ఇలాంటి కథలను బిగ్ స్క్రీన్ పైకి తీసుకువచ్చినందుకు అజయ్, యువీ క్రియేషన్స్, మొత్తం బృందానికి అభినందనలు. నాకు 'వర్షం' సినిమా ఎలాగో, మై డియర్ సంతోష్ శోభన్‌కి 'కపుల్ ఫ్రెండ్లీ' అలా అవుతుంది" అని ప్రభాస్ తెలిపారు. ఈ పోస్ట్ సినిమాకి బూస్టప్ లా పని చేసే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఈతరం ప్రేమకథ..



**ద**ర్శకుడు డా.శైలేష్ కొలను, సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నాగవంశీ కాంబోలో సరికొత్త రొమాంటిక్ కామెడీ సినిమా తెరకెక్కనుంది. రోషన్ మేకా, ప్రీతి ముకుందన్ జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే అందమైన టైటిల్‌ను ఖరారు చేశారు. ప్రేమికుల దినోత్సవం కానుకగా టైటిల్‌తో పాటు గ్లింప్స్‌ను మేకర్స్ ఆవిష్కరించారు.

'ఏమో ఏమో ఇది' అనే టైటిల్ వినగానే ఉల్లాసమైన ప్రేమ భావనలు మనసులో మెదులుతున్నాయి. చిత్ర ప్రకటన సందర్భంగా విడుదల చేసిన గ్లింప్స్ తల్లీ కొడుకుల మధ్య సరదా సంభాషణతో ప్రారంభమవుతుంది. నవతరం ప్రేమ బంధాలు, ఆధునిక వివాహాలు వంటి అంశాలను వినోదాత్మకంగా చూపించారు. గ్లింప్స్‌లో కథానాయిక తన ప్లేలిస్ట్‌లోని అలనాటి క్లాసిక్ పాటను ఆస్వాదిస్తూ కనిపిస్తుంది. ఆ సన్నివేశం ద్వారా ఆమె లోతైన భావోద్వేగ అనుబంధాన్ని, ప్రేమను ఎంతో అందంగా ఆవిష్కరించారు. దర్శకుడు శైలేష్ కొలను హృద్యమైన, హాయిగా సాగే, సరదాగా నవ్వించే సరికొత్త ప్రేమ కథను ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. అభరు పాత్రలో రోషన్ మేకా నేటి జెన్ జీ తరం ప్రేమను ఆవిష్కరించే పక్కింటి అబ్బాయి తరహా ఆకర్షణీయమైన పాత్రలో కనిపించనున్నారు. అపూర్వ పాత్రలో ప్రీతి ముకుందన్ కనిపించనున్నారు. గ్లింప్స్‌లోనే ఆమె ఉత్సాహభరితమైన స్క్రీన్ ప్రెజెన్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 2026 ఆరంభంలో 'అనగనగా ఒక రాజు'తో ఘన విజయాన్ని అందుకున్న నిర్మాతలు సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ఈ సినిమా రూపొందుతోంది.

# కావేరి పాత్రలో



మాస్ మహారాజా రవితేజ హీరోగా శివ నిర్వాణ దర్శకత్వంలో 'ఇరుముడి' చిత్రం చేస్తున్న సంగతి తెలిసిందే. రవితేజకు ఇది 77వ సినిమా. మైత్రి మూవీ మేకర్స్ పాన్ ఇండియా స్థాయిలో నిర్మిస్తోంది. ఇటీవల రవితేజ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ రిలీజ్ చేసిన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ కు అద్భుతమైన స్పందన లభించింది. ఆదివారం మహా శివరాత్రి శుభ సందర్భంగా హీరోయిన్ ప్రియా భవానీ శంకర్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ఇందులో ఆమె కావేరి పాత్రలో కనిపించనుంది. రవితేజ రగ్గడ్ లుక్‌లో ఆమె చెంపపై ప్రేమగా ముద్దుపెడుతూ కనిపించగా, ఇద్దరి మధ్య ఉన్న పోస్టర్ ఇద్దరి మధ్య ఇంటెన్స్ ను చూపిస్తుంది. ఈ లుక్ ను బట్టి చూస్తే గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమా లాగా అనిపిస్తుంది.

శివ నిర్వాణ ఇంటెన్స్, ఎమోషన్స్, కమర్షియల్ ఎలిమెంట్స్ పవర్ ఫుల్ కథని సిద్ధం చేశారు. ముఖ్యంగా తండ్రి-కూతురు అనుబంధం ఈ చిత్రానికి హైలెట్ గా ఉండబోతుంది. రవితేజ గత సినిమాలకంటే భిన్నంగ కొత్త ఎమోషనల్ షేడ్స్‌తో కూడిన పాత్రలో కనిపించబోతున్నారు. బేబీ నక్షత్ర రవితేజ కుమార్తెగా నటిస్తుండగా, సాయి కుమార్, అజయ్ ఘోష్, రమేష్ ఇందిరా, స్వాసిక కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

# భారీ విడుదల



**యం**గ్ హీరో సంగీత్ శోభన్ నటిస్తున్న కొత్త చిత్రం 'రాకాస'పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఓ కీలక అప్డేట్ వచ్చింది. ఈ మూవీ ఓవర్సీస్ థియేట్రికల్ హక్కులను ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ అథర్వణ భద్రకాళి పిక్చర్స్ సొంతం చేసుకుంది. అమెరికా, యూరప్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో కలిపి ఏకంగా 350కి పైగా థియేటర్లలో ఈ చిత్రాన్ని భారీ ఎత్తున విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. ఓవర్సీస్ పంపిణీలో మంచి పేరున్న ఈ సంస్థ 'రాకాస'ను గ్రాండ్‌గా రిలీజ్ చేస్తుండటంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఇటీవల విడుదలైన 'రాకాస' గ్లింప్స్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇప్పటివరకు 1.8 మిలియన్లకు పైగా వ్యూస్‌తో యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. ఈ గ్లింప్స్‌లోని విజువల్స్, అనుదీప్ దేవ్ అందించిన నేపథ్య సంగీతం సినిమాపై ఆసక్తిని రెట్టింపు చేశాయి. టెక్నికల్‌గా సినిమా ఉన్నత స్థాయిలో ఉండబోతోందని గ్లింప్స్ స్పష్టం చేసింది. ఈ క్రేజ్ కారణంగానే ఓవర్సీస్‌లోనూ సినిమాకు భారీ డిమాండ్ ఏర్పడింది. ట్రేడ్ వర్గాల్లోనూ ఈ చిత్రంపై పాజిటివ్ బజ్ నెలకొంది. 'మ్యాడ్', 'మ్యాడ్ స్క్వేర్' వంటి వరుస విజయాల తర్వాత సంగీత్ శోభన్ నుంచి వస్తున్న సినిమా కావడంతో 'రాకాస'పై యూత్‌లో ప్రత్యేక ఆసక్తి ఉంది. ఈ చిత్రంలో నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తోంది. గతంలో సంగీత్ శోభన్‌తో 'ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ' వెబ్ సిరీస్‌ను తెరకెక్కించి విజయం అందుకున్న మానస శర్మ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ హిట్ కాంబినేషన్ రిపీట్ అవుతుండటంతో అంచనాలు మరింత పెరిగాయి. అంతేకాకుండా, వెన్నెల కిషోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, గెటప్ శ్రీను వంటి అనుభవజ్ఞులైన నటులు కీలక పాత్రల్లో నటిస్తుండటం సినిమాకు అదనపు బలంగా మారింది.

ప్రస్తుతం సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎడిటింగ్, సౌండ్ డిజైన్ వంటి తుది మెరుగులపై చిత్ర బృందం దృష్టి సారించింది. స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల, ఉమేశ్ కుమార్ బన్సాల్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రాజు ఎదురోలు సినిమాటోగ్రఫీ, అన్వర్ అలీ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా 'రాకాస' చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.

# తీవ్ర వ్యాఖ్యలు



టాలీవుడ్‌లో అద్భుతమైన చిత్రాలను తెరకెక్కించి, ప్రేక్షకుల మదిలో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న కొద్ది మంది దర్శకుల్లో కృష్ణవంశీ ఒకరు. ఆయన తెరకెక్కించిన ఎన్నో సినిమాలు ఘన విజయాలను సాధించాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియెన్స్‌ని ఆయన చిత్రాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇటీవలి కాలంలో కృష్ణవంశీ జోరు తగ్గింది. మరోవైపు, ఏదైనా సినిమా విడుదల అయిన వెంటనే... రివ్యూలు వెల్లువెత్తుతున్నాయి. వాటిలో కొన్ని నెగెటివ్ రివ్యూలు కూడా ఉంటున్నాయి. ఇలాంటి రివ్యూలు ఇచ్చే వారిపై కృష్ణవంశీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సినిమా థియేటర్లోకి వచ్చిన వెంటనే సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేస్తుంటారని... ఇలాంటి వారిలో 90 శాతం మంది మూర్ఖులేనని కృష్ణవంశీ అన్నారు. టికెట్ కూడా కొనకుండా వీళ్లు ఫ్రీగా సినిమాలు చూస్తారని... వెంటనే రివ్యూలతో ప్రేక్షకులను భయపెట్టేస్తారని విమర్శించారు. వారం రోజులు ఆగితే ప్రేక్షకులు సినిమా చూస్తారని... ఈలోగానే ఆడియన్స్‌ను వీళ్లు భయపెడతారని మండిపడ్డారు. సినిమా లేకపోతే మీ బతుకే లేదు... అదే సినిమాను ఎలా నాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీకు సిగ్గు అనిపించడం లేదా? అని

# రంగం సిద్ధం

పాన్ ఇండియా స్థాయిలో సంచలనం సృష్టించిన 'హనుమాన్' చిత్రం బాక్సాఫీస్ వద్ద అద్భుత విజయాన్ని నమోదు చేసి ఇండస్ట్రీని ఆశ్చర్యపరిచింది. సుమారు రూ.45 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రం కేవలం పది రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్లకు వసూళ్లు సాధించి భారీ విజయాన్ని అందుకుంది. లాంగ్ రన్‌లో కలెక్షన్లు రూ.300 కోట్లు దాటిపోయి పాన్ ఇండియా రేంజులో బ్లాక్‌బస్టర్ ఫలితాన్ని సాధించింది. దర్శకుడు ప్రశాంత్ వర్మ టేకింగ్, విజన్, మైథలాజికల్ అంశాలను ఆధునిక టెక్నాలజీతో మేళవించిన తీరు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. హీరో తేజ సజ్జా తన పాత్రలో ఒదిగిపోయి అందరి ప్రశంసలు అందుకున్నారు. చిన్న సినిమాగా ప్రారంభమైన ఈ ప్రాజెక్ట్ పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్‌గా నిలవడం టాలీవుడ్‌కు గర్వకారణంగా మారింది. ఈ విజయోత్సాహంలోనే ఇప్పుడు అందరి దృష్టి సీక్వెల్‌గా రూపొందుతున్న' జై హనుమాన్ 'పై పడింది. హనుమంతుడి కథను మరింత విస్తృతంగా, ఆధ్యాత్మికత మరియు ఫిక్షన్ మేళవింపుతో ప్రశాంత్ వర్మ మరింత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నారు. కన్నడ బ్లాక్‌బస్టర్ 'కాంతార' సిరీస్ ద్వారా జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన రిషబ్ శెట్టి ఈ చిత్రంలో ఆంజనేయుడి పాత్రలో కనిపించనుండడం సినిమాపై అంచనాలను మరింత పెంచింది. ఇప్పటికే విడుదలైన ఆయన ఫస్ట్ లుక్ ప్రేక్షకుల్లో విశేష స్పందన తెచ్చుకుంది. రిషబ్ శెట్టి చాలాకాలంగా 'కాంతార 2' షూటింగ్‌లో బిజీగా ఉండటంతో 'జై హనుమాన్' ప్రారంభం ఆలస్యమైంది. మరోవైపు న్యాయ వివాదాలు, ఇతర కారణాలతో షూటింగ్ వాయిదా పడుతూ వచ్చింది. ఈ నేపథ్యంలోనే అసలు 'జై హనుమాన్' పట్టాలెక్కుతుందా అన్న అనుమానాలు వ్యక్తమయ్యాయి.

అయితే అయితే ఇప్పుడు పరిస్థితులు అనుకూలించడంతో షూటింగ్ ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 22న పవిత్ర క్షేత్రం హంపిలో ఈ చిత్రం లాంఛనంగా ప్రారంభంకానుంది. ఆద్యంతం హనుమంతుడి నేపథ్యంలో సాగనున్న ఈ చిత్రం విజువల్, మైథలాజికల్ పరంగా మరింత బలంగా ఉండబోతుందనే టాక్ వినిపిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తోంది. 'జై హనుమాన్' స్క్రిప్ట్ వర్క్ ఇప్పటికే పూర్తయినట్లు తెలుస్తోంది. ప్రముఖ రచయిత సాయిమాధవ్ బుర్రా మాటలు అందించడం ప్రత్యేకతగా నిలుస్తోంది. బౌండ్ స్క్రిప్ట్ సిద్ధమవడంతో ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా సాగుతున్నాయి. 2024లో దీపావళి సందర్భంగా విడుదలైన ఫస్ట్ లుక్‌లో ఆంజనేయుడి రూపంలో రిషబ్ శెట్టిని చూసి ప్రేక్షకులు మెస్మరైజ్ అయ్యారు ఈసారి ఆయన నటన 'కాంతార' స్థాయిని మించి ఉంటుందనే అభిప్రాయం ప్రేక్షకుల్లో వ్యక్తమవుతోంది.



# నిలిచిపోతుంది



'హే భగవాన్' చిత్రం నవ్విస్తూనే హృదయాన్ని హత్తుకుంటుంది. సుహాస్ కెరీర్‌లో ఇది అతి పెద్ద కమర్షియల్ హిట్ అవుతుంది" అని నిర్మాత వంశీ నందిపాటి అన్నారు. సుహాస్ కథా నాయకుడిగా గోపీ అచ్చర తెరకెక్కించిన చిత్రమిది. నిర్మాత బన్నీ వాస్‌తో కలసి వంశీ నందిపాటి సమర్పిస్తున్నారు. ఈ నెల 20న ఈ చిత్రం విడుదలవుతున్న సందర్భంగా వంశీ నందిపాటి మీడియాతో మాట్లాడారు. 'ఇది పక్కా ఎంటర్‌టైన్ మెంట్ సినిమా. ఒక కొడుకు తన తండ్రిని అర్థం చేసుకునే క్రమం లో 'బిజినెస్' అనే ఎలిమెంట్ కీలకపాత్ర పోషిస్తుంది. ట్రైలర్‌లో చూపించిన ఆ బిజినెస్ ఏంటనేది ఎవరూ ఊహించలేరు. అది థియేటర్లలో చూస్తేనే కిక్ వస్తుంది.

సినిమాలో వినోదం ఎంత ఉంటుందో భావోద్వేగాలు అంతే బలంగా ఉంటాయి' అని తెలిపారు. సినిమా టైటిల్ సెన్సిటివ్‌గా ఉందని సెన్సార్ బోర్డ్ తొలుత అభ్యంతరం వ్యక్తం చేసినా, తర్వాత సమ్మతించింది. సుహాస్‌కు ఈ చిత్రంతో మంచి కమర్షియల్ విజయం దక్కుతుంది. ఆయన కెరీర్‌లో ఈ చిత్రం మైలురాయిగా నిలుస్తుంది.

Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.